# ప్రజా కలం

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

ఆదివారం | 16-02- 2025 | సంపుటి: 15 , సంచిక: 318, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526


## కుల గణన ఆధారంగానే

# సంక్షేమ పథకాలు

### ప్రధాని పదవిని కించపరచలేదు

### చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన చేర్చాలి

### మార్చి 31 లోపు వంద శాతం రైతు భరోసా

### ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్ చిట్‌చాట్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మాటే తనకు వేదవాక్కని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేయడమే తన కర్తవ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ ఏం చెప్పారో అది మాత్రమే చేస్తానని, దానివల్ల ఎలాంటి ఇబ్బందులు వచ్చినా, ఎవరు ఏమనుకున్నా పట్టించుకోనని తేల్చిచెప్పారు. రాహుల్‌తో తనకు దూరం పెరిగిందన్న ఆరోపణలను కొట్టిపారేశారు. తన వ్యతిరేకుల పైశాచిక ఆనందం ఎప్పటికీ నెరవేరదని చెప్పారు. శనివారం ఢిల్లీలోని జన్‌పథ్‌లో రాహుల్‌గాంధీతో 50 నిమిషాల పాటు ముఖాముఖి సమావేశమైన రేవంత్‌రెడ్డి తెలంగాణలో కుల గణన, ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి తన అధికారిక నివాసంలో మీడియాతో కొద్దిసేపు చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఢిల్లీలో తనకు ప్రాధాన్యం తగ్గిందని, రాహుల్‌గాంధీతో ఎడం పెరిగిందని ప్రతిపక్షం చేస్తున్న ప్రచారం కొత్తదేమీ కాదన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా నియామకం జరగక ముందు నుంచి తనపై ఇలాంటి ప్రచారం జరుగుతోందని, అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా ముఖ్యమంత్రి అవుతడా? అంటూ ఇలాంటి చర్చలే పెట్టారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే టికెట్లు, రాజ్యసభ టికెట్ల విషయంలోనూ ఏవేవో కథలు ప్రచారం చేశారని చెప్పారు. అవన్నీ తాను పట్టించుకోనన్నారు. పీసీసీ అధ్యక్షుడయ్యాక ఎన్నో ఒడుదొడుకులు ఎదురయ్యాయని, అన్నింటినీ సమర్థంగా ఎదుర్కొన్నానని చెప్పారు. పార్టీ అప్పగించిన బాధ్యతల ప్రకారం ప్రజల్లోకి వెళ్లానని, ప్రజలు ఆశీర్వదించడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, తనకు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించిందని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...



## మార్చిలోపు శత్రు(ఎనిమీ)

# ఆస్తుల లెక్క తేల్చండి

### ఆలోపు రికార్డుల పరిశీలన, సర్వే పూర్తి చేయండి

సెపీ అధికారులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశం

తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ పై కేంద్ర, రాష్ట్ర అధికారులతో కేంద్ర మంత్రి సమీక్ష

హైదరాబాద్, రంగారెడ్డి, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని శత్రు ఆస్తులపై స్పష్టత కోరిన బండి సంజయ్

ఆస్తుల అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం

2లో

# ఎంత ఎదిగినా జాతి వేష, భాషలు మరవొద్దు

### - సేవాలాల్ జయంతి కార్యక్రమంలో మంత్రి సీతక్క

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజాకలం ప్రతినిధి):

చరిత్ర పునాదుల మీదే జాతి నిర్మితమవుతుందని, ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి మూలాలు, వేష, భాషలను మరవకూడదని మంత్రి సీతక్క అన్నారు. శనివారం సంత్‌సేవాలాల్ జయంతి సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బంజారాభవన్‌లో నిర్వహించిన సంత్ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలకు హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడారు. సేవాలాల్ శాంతి బోధనలు, సమానత్వం, అహింస స్ఫూర్తితో ముందుకు నడవాలని, ఆయన చూపిన సమాజ శాంతి కోసం బంజారాలు పనిచేయాలన్నారు. బంజారాలను సంచార జీవితాల నుంచి విముక్తి కల్పించి వారికి స్థిర నివాసాల కోసం తండాలను ఏర్పాటు చేసిన వ్యక్తి సేవాలాల్ అని తెలిపారు. ఆ మహానీయుడి ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించడమే ఆయనకు ఇచ్చే నివాళి అన్నారు. గత ప్రభుత్వంలో సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టాయని, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం రూ.17వేల



కోట్లు కేటాయించిందని చెప్పారు. తండాల అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. గిరిజనుల విజ్ఞప్తి మేరకు వచ్చే ఏడాది ఎల్బీ స్టేడియంలో సేవాలాల్ జయంతిని నిర్వహించేలా సీఎంను కోరుతానన్నారు. సేవాలాల్ జయంతి నిర్వహణకు కోరినన్ని నిధులిచ్చిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

## బిల్డర్లు, డెవలపర్లకు

# సంపూర్ణ సహకారం

### వారిని ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

### హైదరాబాద్‌ను 'గ్రీన్ సిటీ'గా మారుస్తాం

### ప్రపంచ గమ్యస్థానంగా ఫోర్త్ సిటీ: భట్టి

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజాకలం ప్రతినిధి):

రాష్ట్రంలోని బిల్డర్లు, డెవలపర్లు సంపద సృష్టికర్తలని, వారిని గౌరవప్రద పౌరులుగా చూస్తామని, సంపూర్ణ సహకారం అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. హైటెక్స్‌లోని నోవాటెల్ హోటల్‌లో శనివారం బిల్డర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన హరిత తెలంగాణ సదస్సులో డిప్యూటీ సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బిల్డర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేసి, బిల్డర్లు, డెవలపర్లను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిల్డర్లు, డెవలపర్లకు హైదరాబాద్ స్వర్గధామమని అభిప్రాయపడ్డారు. 'రైజింగ్ తెలంగాణ' దిశగా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఢిల్లీలో కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాజధానిలోని డీజిల్ వాహనాలను దశల వారీగా ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తామన్నారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ప్రపంచ గమ్యస్థాన కేంద్రంగా ఫోర్త్ సిటీని తీర్చిదిద్దుతామని అన్నారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును చేపట్టడం రాష్ట్ర చరిత్రలో ఒక మైలు రాయి అని అన్నారు.




2029-30కల్లా 20,000మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా కొత్త పాలసీని రూపొందించామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా హైదరాబాద్ అభివృద్ధికి రూ.10వేల కోట్లను కేటాయించామన్నారు.

**కోడ్ లేని జిల్లాల్లో ఇళ్ల పనులు ప్రారంభించండి**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. సచివాలయంలో శనివారం రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార-పౌర సంబంధాల శాఖలకు సంబంధించి బడ్జెట్ ముందస్తు సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి

తరువాయి 2వ పేజీలో...



## నేటి నుంచి మరోసారి

# కుల గణన!

### వంద శాతం కులగణన లక్ష్యంగా ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజాకలం ప్రతినిధి):

సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ఈ నెల 16 నుంచి మరోసారి ప్రారంభం కానుంది. గతంలో నిర్వహించిన సర్వే సందర్భంగా వివరాలు ఇవ్వనివారు, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లినవారి కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఇలా రెండోసారి అవకాశం ఇవ్వడం ద్వారా రాష్ట్రంలోని 100 శాతం జనాభాను కవర్ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

తరువాయి 2వ పేజీలో...

## రూ.4,500 కోట్ల రుణానికి

# కేంద్రం నిరాకరణ!

### జనవరి నాటికే రూ.53,678 కోట్ల అప్పు తీసేసుకున్న రాష్ట్రం!



హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజాకలం ప్రతినిధి):

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో తీసుకోవాలనుకున్న రూ.10 వేల కోట్ల అప్పులో రూ.4,500 కోట్లకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. దీంతో ప్రభుత్వం ఈ నెల 18న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించే వేలం పాటలో పాల్గొనడం లేదు. రుణాల కోసం ఎలాంటి ఇండెంట్లూ పెట్టలేదు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ.30 వేల కోట్ల అప్పు తీసుకుంటామంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బీఐకి ప్రతిపాదించింది. జనవరి, ఫిబ్రవరి, మార్చిలో రూ.10 వేల చొప్పున రూ.30 వేల కోట్ల అప్పు కోసం ఇండెంట్లు సమర్పించింది. కానీ, జనవరిలో కేంద్ర ప్రభుత్వం అనుమతించిన రూ.5,500 కోట్ల అప్పును మాత్రమే తీసుకోగలిగింది. మిగతా రూ.4,500 కోట్లు తీసుకోలేకపోయింది. ఈ ఫిబ్రవరిలో తీసుకోవాల్సిన రూ.10వేల కోట్లలో 4న రూ.3000 కోట్లు, 11న రూ.2000 కోట్లు, 18న రూ.2500 కోట్లు, 25న రూ.2500కోట్ల చొప్పున అప్పు తీసుకుంటామని ప్రతిపాదించింది. ఈనెల 4న రూ.3000 కోట్లు తీసుకుంది. 11న తీసుకోవాల్సిన రూ.2000 కోట్లు, 18న తీసుకోవాల్సిన రూ.2500కోట్ల అప్పునకు ఇండెంట్లు పెట్టలేకపోయింది. కేంద్రం నుంచి అనుమతి రాకపోవడంతో అప్పు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నెల 25న తీసుకోవాలనుకున్న రూ.2500 కోట్ల అప్పునకు కేంద్రం అనుమతి ఇస్తుందా.. లేదా? అనేది వేచి చూడాలి. వాస్తవానికి 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ ద్వారా రూ.49,255.41 కోట్ల మార్కెట్ రుణాలను సేకరిస్తామని బడ్జెట్‌లో పొందుపర్చింది.కానీ, జనవరి నాటికే రూ.53,678.93 కోట్ల రుణం తీసుకుంది. అంటే పరిమితికి మించి రూ.4,423 కోట్ల అప్పు తీసుకుంది. అయితే, ఈ నెల 25న మరో రూ.2,500 కోట్లు, మార్చిలో రూ.10 వేల కోట్ల అప్పు తీసుకుంటామని ఆర్‌బీఐకి తెలంగాణ ప్రతిపాదించింది. అయితే, ఇందుకు కేంద్రం అనుమతిస్తుందా అన్నది ప్రశ్నార్థకమే. ఈ విషయంపై ఆర్థిక శాఖ అధికారులు పెదవి విప్పడం లేదు.

# స్థాయికి మించి రేవంత్ మాటలు

### ప్రధాని మోదీ కులంపై అవాస్తవాలు - హామీలను నెరవేర్చే శక్తి కాంగ్రెస్‌కు లేదు : కిషన్‌రెడ్డి



నల్లగొండ, ఫిబ్రవరి 15 : ప్రధాని మోదీ పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థాయికి మించి వ్యాఖ్యలు చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మోదీ కులంపై రేవంత్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. 1994లో గుజరాత్‌లో కాంగ్రెస్ హయాంలోనే మోదీ కులాన్ని బీసీల్లో కలిపారని చెప్పారు. నల్లగొండ బీజేపీ కార్యాలయంలో శనివారం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్‌పైనే ఎక్కువ వ్యతిరేకత ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై పదేళ్లకు వ్యతిరేకత వస్తే.. కాంగ్రెస్ సర్కారు, రేవంత్‌రెడ్డి పాలనపై ఏడాదికే వ్యతిరేకత మొదలైందని చెప్పారు. రేవంత్‌రెడ్డి నిత్యం అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని, అందుకే ఏడాదిలోపే అపఖ్యాతి మూట గట్టుకున్నారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు అమలుకావడం లేదని, వాటిని అమలు చేసే స్తోమత కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. గతంలో ఎమ్మెల్సీలుగా గెలిచిన వారంతా మూకుమ్మడిగా అధికార బీఆర్ఎస్‌లో చేరడంతో ఉపాధ్యాయులు, నిరుద్యోగుల పక్షాన మాట్లాడే వారు కరువయ్యారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఏడాది పూర్తయిందని.. అసలు అది ఎటు పోయిందని నిలదీశారు. బీసీ సంఘాల డిమాండ్‌కు తాము అండగా ఉన్నామని పేర్కొన్నారు.

## కుల గణన ఆధారంగానే
# సంక్షేమ పథకాలు

మొదటి పేజీ తరువాయి...

ఇక ప్రజలకు ఏం చేయాలన్నదే తనకు తొలి ప్రాధాన్య అంశమని చెప్పారు. రేపు ఏం చేశావని ప్రజలు అడిగేది తననేనని అన్నారు. పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకున్నపుడు కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత రావడం సహజమని రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యతిరేకతను అధిగమించి రాజభరణాల రద్దు, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు, తెలంగాణ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీ చేసి చూపించిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన కూడా అలాంటివేనన్నారు. తనది కాంగ్రెస్ పార్టీ అని, రాహుల్‌గాంధీ ఏం చెబితే అది చేస్తానన్నారు. వర్గీకరణ, కులగణన దేశానికి రోడ్ మ్యాప్ లాంటివని చెప్పారు. కుల గణన ఆధారంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు.

**ప్రధాని హోదాకు భంగం కలిగేలా మాట్లాడలేదు**

ప్రధానినరేంద్ర మోదీని కించపరిచేలా తానేమీ మాట్లాడలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పానన్నారు. తేదీల్లో ముందు వెనుక తేడాలు ఉండొచ్చేమో కానీ ప్రధాని గురించి తప్పుగా మాట్లాడలేదని చెప్పారు. మోదీకి బీసీల పట్ల నిజంగానే ప్రేమ ఉంటే జనగణనలో కుల గణనను జత చేయాలని సవాలు విసిరారు. మోదీ విషయంలో తన వ్యాఖ్యలను ఖండిస్తూ మాట్లాడిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డే స్వయంగా 1994లోమోదీ బీసీగా మారారని అంగీకరించారన్నారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రఘునందన్ వ్యాఖ్యలతో తాను ఏకీభవిస్తున్నానని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటే, కుదరదు చట్టం చేయాల్సిందేనని బీజేపీ నేతలు పట్టుబట్టారని, అందుకే, దీనిపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపిస్తున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. మార్చిలోనే పార్లమెంటులో చట్టం చేయించే బాధ్యత కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌దేనన్నారు. కేసీఆర్‌లా తామేమీ కళాశాల పిల్లలతో మొక్కుబడి సర్వే చేయించలేదని, ప్రభుత్వ ఉద్యోగులతో సమగ్ర సర్వే చేశామని చెప్పారు. ఒక కుటుంబానికి సంబంధించిన వివరాలు రెండుసార్లు నమోదయ్యే అవకాశమే లేదన్నారు. జనగణనలో కులగణన చేసి తమ లెక్కలు తప్పని నిరూపించాలని బీజేపీకి సవాల్ విసిరారు. 1931తర్వాత దేశంలో కుల గణన జరగలేదని, అలాంటప్పుడు ఏ కులానికి చెందిన జనాభా ఎంతో ఎలా చెబుతారని ప్రశ్నించారు.

**కేసీఆర్ సర్వే తప్పుల తడక**

కేసీఆర్ సర్వేలో బీసీలు 51శాతం, ఓసీ 21 శాతం, ఎస్సీలు 18శాతం, ఎస్టీలు 10శాతం ఉన్నట్లు తేల్చారని రేవంత్ ప్రస్తావించారు. అందులో మైనారిటీలు ఎక్కడున్నారని ప్రశ్నించారు. తాము బీసీలను ఐదు కేటగిరీలుగా లెక్కించి, ముస్లిములతో కలిపి 56.33 శాతం బీసీలుగా తేల్చామన్నారు. కేసీఆర్ లెక్క కంటే తమ లెక్కలో ఐదున్నర శాతం మంది బీసీలు ఎక్కువగా ఉన్నారని చెప్పారు. ముస్లింలను బీసీల్లో తాము కొత్తగా చేర్చలేదని, ఎప్పటి నుంచో బీసీ–ఈగా ముస్లింలు ఉన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ సర్వేలో ఎస్సీ ఉపకులాలు 82 అని చెప్పారని, క్షేత్ర స్థాయిలో ఉన్నది 59 మాత్రమేనని ప్రస్తావించారు. అవగాహన లేని వాళ్లతో చేయించిన కేసీఆర్ సర్వేలో మూచీ కులం అని అచ్చుతప్పు టైప్ చేసి, చివరికి దాన్నికూడా ఒక కులంగా మార్చారని అన్నారు. తెలంగాణలో ముస్లింలు 17 శాతం ఉన్నారని చెప్పుకొనే వాళ్లని, తాము సర్వే చేసి అది 12.56 శాతమేనని తేల్చామని గుర్తు చేశారు. కేసీఆర్ సర్వే చేసి పదేళ్లు వివరాలన్నీ దాచి పెట్టారని, దానికో చట్టబద్ధత కూడా కల్పించలేదని విమర్శించారు. తొలి దశలో ఏ కులం ఎంతమందో తేల్చామని, రెండో దశలో కులాల వారీగా ఉద్యోగాలు, పదవుల లెక్కలు కూడా తేలుస్తామని అన్నారు. దీనికోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మార్చి మొదటి వారంలో కులగణన నివేదిక వస్తుందని, తర్వాత రిజర్వేషన్లు ఎలా వర్తింపజేయాలో స్పష్టత వస్తుందని తెలిపారు.

**మార్చి 31 లోపు 100% రైతు భరోసా**

మార్చి 31లోపు వంద శాతం రైతు భరోసా ఇస్తామని రేవంత్ ప్రకటించారు. కేసీఆర్ రూ.10 వేలే ఇస్తే తాము రూ.12వేలు ఇస్తున్నామని చెప్పారు. రియల్ ఎస్టేట్ భూములకు రైతుబంధు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 హామీని కూడా త్వరలోనే అమలు చేస్తామన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని కేసీఆర్, కేటీఆర్ కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. సబిత, తలసాని ఏ పార్టీ తరఫున గెలిచి ఏ పార్టీ మంత్రివర్గంలో పని చేశారని ప్రశ్నించారు. ప్రజలకు అన్నీ గుర్తుంటాయన్నారు. చట్టసభ సభ్యుల ఫిరాయింపులకు సంబంధించి నిర్ణయం తీసుకోవడానికి సభాపతికి నిర్దేశిత గడువు పెట్టాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుందని, అది కేంద్రం చేతిలో ఉందని చెప్పారు.

**మంత్రివర్గ విస్తరణపై అన్నీ ఊహాగానాలే**

మంత్రివర్గ విస్తరణపై అన్నీ ఊహాగానాలేనని, అదే నిజమైతే రాహుల్‌తో తానొక్కడినే ఎందుకు మాట్లాడతానని ప్రశ్నించారు. తనతోపాటు పీసీసీ అధ్యక్షుడు, ఇతరులు ఉంటారన్నారు. కులగణనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, దీనిపై రాహుల్‌కు సమగ్రంగా వివరించానని తెలిపారు. యమునా నదిని ప్రక్షాళన చేస్తామని చెబుతున్న బీజేపీ మూసీని ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు సహకరించదని ప్రశ్నించారు.

## మార్చిలోపు శత్రు(ఎనిమీ)
# ఆస్తుల లెక్క తేల్చండి
## ఆలోపు రికార్డుల పరిశీలన, సర్వే పూర్తి చేయండి

సెపీ అధికారులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశం
తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ పై కేంద్ర, రాష్ట్ర అధికారులతో కేంద్ర మంత్రి సమీక్ష
హైదరాబాద్, రంగారెడ్డి, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని శత్రు ఆస్తులపై స్పష్టత కోరిన బండి సంజయ్
ఆస్తుల అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం




హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజాకలం ప్రతినిధి):

తెలంగాణలో కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా(సెపీ) సంరక్షణలో ఉన్న శత్రు ఆస్తుల (ఎనిమీ ప్రాపర్టీ)కు సంబంధించి మార్చి నెలాఖరులోపు రికార్డుల పరిశీలన, గ్రౌండ్ సర్వే పూర్తి చేసి లెక్క తేల్చాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ బేగంపేటలోని హోటల్ టూరిజం ప్లాజాలో రాష్ట్రంలోని హైదరాబాద్, రంగారెడ్డి, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఎనిమీ ప్రాపర్టీస్ పై సమీక్ష నిర్వహించడం ఇది రెండోసారి. గత నవంబర్ లో నిర్వహించిన సమీక్ష పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సెపీ ముంబై విభాగ అధికారులతోపాటు రెవిన్యూ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, హోంశాఖ సహాయ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి అంద్ర వంశీ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్, వికారాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తొలుత రంగారెడ్డి జిల్లాలోని ఎనిమీ ప్రాపర్టీస్ పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కొత్వాల్ గూడ, మియాపూర్ పరిధిలో ఉన్న వందలాది ఎకరాల ఎనిమి ప్రాపర్టీస్ పై పురోగతి ఏమిటని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సర్వే నెంబర్ల వారీగా పురోగతిని వివరించారు. కొన్ని స్థలాలు అన్యాక్రాంతమయ్యాయని, మరికొన్ని చోట్ల రైతులు ఆక్రమించుకున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి పొజిషన్ లో ఉన్న రైతులకు అన్యాయం జరగకుండా, అదే సమయంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్చి నెలాఖరులోపు సర్వే, రికార్డుల పరిశీలన పూర్తి చేసి నివేదిక అందించాలని కోరారు.

**హైదరాబాద్, కొత్తగూడెం జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్ పై జాయింట్ ఇన్ స్పెక్షన్ చేసి నివేదించండి...**

అనంతరం హైదరాబాద్ లోని బాకారంలోని 25 వేల 503 గజాల వివాదాస్పదంలో ఎనిమి ప్రాపర్టీస్ వాటా 5578 గజాలు ఉందని, ఈ స్థలంలో 20 కుటుంబాలు పొజిషన్ లో ఉంటూ నివాసాలు, వ్యాపార సముదాయాలు నిర్మించుకున్నాయని తెలిపారు. అట్లాగే బహదూర్ పురాలోని రికాబ్ గంజ్ లో 710–724, 778–784 నెంబర్లలో 3300 గజాల ఎనిమీ ప్రాపర్టీ వివాదంలో ఉందని అధికారులు తెలిపారు. డీఎస్ డియోదీ గాలిబ్ పేరిట స్థలం ఉందని, ఈ స్థలం సర్వే నెంబర్, లొకేషన్ కూడా ట్రేస్ కావడం లేదన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కేంద్ర సెపీ అధికారులతోపాటు రాష్ట్ర రెవిన్యూ అధికారులు కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కొత్తగూడెంలోని పాల్వంచలోని 126/111, 126/112 సర్వే నెంబర్ లోని 40 ఎకరాల వ్యవసాయ ఎనిమీ ప్రాపర్టీని కొందరు రైతులు ఆక్రమించుకున్నారని తెలిపారు. దీనిపై కేంద్ర విభాగమైన కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా(సెపీ) అధికారులతో కలిసి జిల్లా రెవిన్యూ అధికారులు ఎంక్వేరీ చేసి సమస్యను పరిష్కరించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశించారు.

**సెక్షన్ 8ఏ ప్రకారం ఎనిమీ ఆస్తుల వివాదాలను పరిష్కరించండి....**

వికారాబాద్ జిల్లాలోని అల్లంపల్లి లోని 426, 427, 428 సర్వే నెంబర్లలోని 17.22 ఎకరాల ఎనిమీ ప్రాపర్టీ స్ లోని వివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుభప్రద పటేల్ నూలి కుటుంబ సభ్యులు ఈ స్థలాన్ని ఆక్రమించుకున్నారని తెలిపారు. ఇందులో 2.18 ఎకరాలు రైల్వే లైన్ కోసం రైల్వే శాఖ తీసుకుందన్నారు. ఈ స్థల వివాదం కోసం రూల్స్ ఏం చెబుతున్నాయని బండి సంజయ్ సెపీ అధికారులను అడిగారు. సెక్షన్ 8 ఏ ప్రకారం ఎనిమీ ప్రాపర్టీ అని తెలియకుండా కొన్న వాళ్లు, వలస యజమానుల కుటుంబ సభ్యులు ఆక్రమించుకున్న స్థలాలతోపాటు, సెపీ, రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ల క్రితం లీజుకిచ్చిన భూములకు సంబంధించి రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సెపీ అధికారులు తెలిపారు. తక్షణమే సెక్షన్ 8 ఏ ప్రకారం సమస్యను పరిష్కరించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ అధికారులను ఆదేశించారు.

**త్వరలోనే హైదరాబాద్ లో సెపీ అనుబంధ కార్యాలయం ఏర్పాటు...**

తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్నాటక, కేరళలో సెపీ అనుబంధ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ముంబై ఆఫీస్ నుండి ఆయా రాష్ట్రాల ఎనిమీ ఆస్తులపై పర్యవేక్షిస్తున్నారు. ఇకపై ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలోనే అనుబంధ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. అందులో భాగంగా హైదరాబాద్ లో సెపీ కార్యాలయ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

**ఎనిమీ ప్రాపర్టీస్ అంటే ఏమిటంటే....?**

1962లో చైనీస్ దండయాత్ర, 1965 నుండి 1971 వరకు నిర్వహించిన ఇండో–పాక్ యుద్ధం అనంతరం భారత్ నుండి వెళ్లిపోయి పాకిస్తాన్, చైనాలో స్థిరపడి ఆయా దేశాల పౌరసత్వం తీసుకున్న వ్యక్తులకు సంబంధించి భారత్ లో ఉన్న ఆస్తులను శత్రు(ఎనిమీ ప్రాపర్టీ) ఆస్తులుగా ప్రభుత్వం గుర్తించింది. వీటి సంరక్షణ బాధ్యతలను కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా(సెపీ)కు అప్పగించింది. తెలంగాణ, ఏపీతోపాటు దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో దాదాపు 13 వేల వరకు శత్రు ఆస్తులున్నట్లు కేంద్రం వద్ద రికార్డులున్నాయి. వీటి మార్కెట్ విలువ వేల కోట్లు ఉన్నట్లు గుర్తించింది. ఎనిమీ ప్రాపర్టీ చట్టంలోని సెక్షన్ 8(ఏ) ప్రకారం ఈ ఆస్తులను విక్రియంచే అధికారం కేంద్రానికి ఉంది. అయితే నాటి నుండి నేటి వరకు ఈ ఆస్తులు చాలా చోట్ల అన్యాక్రాంతమయ్యాయి. మరికొన్ని ఆస్తులకు సంబంధించి న్యాయ వివాదాలు నడుస్తున్నాయి. ఆ ఆస్తుల వివాదాల పరిష్కారంపై కేంద్ర మంత్ర బండి సంజయ్ సమీక్ష నిర్వహించారు.

# నేటి నుంచి మరోసారి కుల గణన!
## వంద శాతం కులగణన లక్ష్యంగా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రంలో మిగిలిపోయిన 3,56,323 కుటుంబాల వివరాలను రెండోసారి సర్వేలో సేకరిస్తారు. రాష్ట్రంలో ఏ కులంవారు ఎంత మంది ఉన్నారు? వారి సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నాయన్నది తెలుసుకోవడానికి ప్రభుత్వం ఈ కుల గణనను చేపట్టింది. 2024 నవంబరు 6న ప్రారంభించి డిసెంబరు 25 వరకు 50 రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఫిబ్రవరి 4న నిర్వహించిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కుల గణన వివరాలపై ప్రకటన చేశారు. రాష్ట్రంలో గుర్తించిన మొత్తం 1,15,71,457 కుటుంబాలకు గాను 1,12,15,134 కుటుంబాల(96.9%)ను సర్వే చేయడం జరిగిందని వెల్లడించారు. ఇంకా 3.1 శాతం(3,56,323) కుటుంబాలను సర్వే చేయలేదని చెప్పారు. మిగిలిపోయిన వారి కోసం మరోసారి అవకాశం ఇవ్వాలంటూ విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అసంపూర్తి సర్వే గణాంకాలు న్యాయస్థానాల ముందు నిలబడవని, రాష్ట్రంలో ప్రతి వ్యక్తి కవర్ అయ్యేలా సర్వే ఉండాలని అభిప్రాయం వ్యక్తమైంది. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి వంటి బీఆర్ఎస్ నాయకులు సర్వేలో పాల్గొనలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభా వేదికగా ఆరోపించారు. అలాంటివారు రెండోసారి ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అంశంపై ఈ నెల 12న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అందుబాటులో ఉన్న మంత్రుల సమావేశం జరిగింది. మిగిలిపోయిన వారి కుల గణనకు తేదీలను నిర్ధారించారు. ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి సర్వేను నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం నుంచి రెండోసారి సర్వే ప్రారంభం కానుంది. సర్వే సజావుగా సాగేలా చూడాలని జిల్లా కలెక్టర్లు, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను రాష్ట్ర ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీపకుమార్ సుల్తానియా శనివారం ఆదేశించారు. ఈ మేరకు అంతర్గత ఉత్తర్వు జారీ చేశారు. సర్వేకు సాధ్యమైనంత ప్రచారం కల్పించాలని చెప్పారు. సర్వేను ప్రభుత్వం మూడు పద్ధతుల్లో చేపట్టనుంది.

టోల్ ఫ్రీ నెంబర్: ప్రభుత్వం ప్రకటించిన టోల్ ఫ్రీ నెంబర్ 040–21111111కు ప్రజలు ముందుగా రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుంచైనా కాల్ చేసి, కులగణనలో తమ వివరాలను పొందుపర్చాలని కోరాలి. ఈ నెల 16 నుంచి 28 వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో ఫోన్ కాల్ చేయాల్సి ఉంటుంది. సంబంధిత అధికారి కాల్ చేసిన ఇంటికి వెళ్లి కుల గణన వివరాలు సేకరిస్తారు.

ప్రజా పాలనా సేవా కేంద్రాలు: గ్రామీణ ప్రాంతాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో, పట్టణ ప్రాంతాల్లోని వార్డు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలనా సేవా కేంద్రాలకు ప్రజలు వెళ్లి తమ వివరాలను అందించాలి. శిక్షణ పొందిన సిబ్బంది ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారు. సర్వే ఫారాలను నింపడంలో ప్రజలకు వీరు సహకరిస్తారు.

ఆన్‌లైన్‌లో: %ట్ప్రజూ//ంవవవజూఎంబతీజవఎ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్‌సైట్ నుంచి సర్వే ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందులో తమ కుటుంబ వివరాలను భర్తీ చేసిన తర్వాత... ఆ ఫారాన్ని దగ్గరలోని ప్రజా పాలనా సేవా కేంద్రంలో సమర్పించాల్సి ఉంటుంది.

## బిల్డర్లు, డెవలపర్లకు
# సంపూర్ణ సహకారం

మొదటి పేజీ తరువాయి...

సొంత జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములను సాధించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఇలాంటి భూవివాదాలపై ప్రభుత్వ న్యాయవాదులతో నిరంతరం చర్చించాలని అన్నారు. సినిమా కళాకారులను ప్రోత్సహించడంతోపాటు సమాజ వికాసానికి దోహదపడే లఘు చిత్రాలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు, పథకాలకు లఘు చిత్రాల ద్వారా ప్రచారం కల్పించడానికి తగిన చర్యలు చేపట్టాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగు రోడ్డుకు ఇరు వైపులా శాటిలైట్ టౌన్‌షిపల నిర్మాణంపై దృష్టి పెట్టాలన్నారు. డిజిటల్ భూసర్వేకు సంబంధించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల జాబితా తయారు చేసి, ప్రతి నెలా అద్దెలు చెల్లించడానికి వీలుగా ఆర్థిక శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కాలుష్య రహిత హరిత ఇంధనాన్ని(గ్రీన్ ఎనర్జీ) ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున... అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయ భవనాలపై సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**భట్టికి మాల జేఏసీ సంఘాల వినతిపత్రం**

కవాడిగూడ: ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ మాల సంఘాల జేఏసీ నాయకులు బేర బాలకిషన్, జి.చెన్నయ్య, చెరుకు రాంచందర్, తాళ్లపల్లి రవి, గురువుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ పేర్కొన్నారు. మాలలను కాంగ్రెస్ నుంచి దూరం చేసేందుకు, రాష్ట్రంలో బీజేపీ బలపడేలా మనువాదులు చేస్తున్న కుట్రలకు కాంగ్రెస్ ప్రభుత్వం బలికాకూడదని అన్నారు. ఈ మేరకు శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వర్గీకరణ బిల్లు అశాస్త్రీయంగా ఉందని, ఇది పూర్తిగా కాంగ్రెసకు నష్టమని అన్నారు. వర్గీకరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.





గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, ఫిబ్రవరి 16, 2025




## సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజా కలం) మునిసిపాలిటీకి చెల్లించాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించి పఠనాభివృద్ధికి సహకరించాలని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ తెలిపారు. శనివారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల పర్యవేక్షణలో ఇంటి పన్ను నీటి పన్ను , ట్రేడ్ లైసెన్స్ అడ్వర్టైజ్మెంట్ టాక్స్ సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. కమిషనర్ పలు వార్డులో స్పెషల్ డ్రైవ్ చేసే పర్యవేక్షించారు. మెట్ పల్లి మున్సిపాలిటీ ఇప్పటివరకు 65 శాతం వరకు ఇంటి పన్ను వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్,విజయ్, ముజీబ్, లంక లక్ష్మణ్, నవీన్,జ్యోతి, వంశీ పాల్గొన్నారు

## రాబోవు కాలంలో విద్యార్థులు శాస్త్రజ్ఞులు అయ్యే అవకాశం

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రుద్రంగి, పిబ్రవరి 15, (ప్రజాకలం ప్రతినిధి)

విద్యార్థుల్లో సాంకేతిక, వైజ్ఞానిక, సృజనాత్మకత పెరుగుతుందని, ఈ విద్యార్థులు రాబోవు కాలంలో శాస్త్రజ్ఞులు అయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సైన్స్ ఫేయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై విద్యార్థులు చేసిన వైజ్ఞానిక ప్రాజెక్టులను స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, మండలంలోని మానాల గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి సందర్శించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ.. సైన్స్ ఫేయిర్ కార్యక్రమం స్కూల్లో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రాజెక్టులు చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, కరస్పాండెంట్ ఏలిగేటి నరేష్, ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ లు




రుద్రంగి, పిబ్రవరి 15, ( ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం బడి తండా గ్రామంలో సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బాల్కొండ నియోజకవర్గ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ జగదాంబ దేవి సేవాలాల్ మహారాజ్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలందరికి సంతు సేవాలాల్ 286 జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ సేవలు చిరస్మరణీయమని, గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు చేసిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రతి ఏడ నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గిరిజనులు పాల్గొన్నారు.

## పద్మ శ్రీ అవార్డు గ్రహిత మంద కృష్ణ మాదిగను కలిసిన మేడిపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు

మెడిపెల్లి ఫిబ్రవరి 15( ప్రజాకలం ప్రతినిధి )



భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డుకి ఎంపికైన మందకృష్ణ మాదిగ ను అలుపెరుగని వీరుడు పేదల పక్షాన పెన్నిది...దీక్ష ధక్షుడు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ కు "పద్మ శ్రీ "అవార్డు రావడం సంతోషకరమైన శుభ సందర్భంగా ఆయనకు కలిసి శుభాకాంక్షలు తెలిపిన మెడిపెల్లి మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్. మేడిపల్లి మండల ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు ధోనిపల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ పోలింగ్ విధులపై సంపూర్ణ అవగాహన ఉండాలి

### పీఓలు, ఏపీఓల శిక్షణ తరగతులు

జగిత్యాల ఫిబ్రవరి 15 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):



నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని నోడల్ అధికారులకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. జిల్లా ఎన్నికల అధికారిహొ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం మొదటి విడుత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు కొంత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవహరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని గడువులోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ చేయించాలని ఆదేశించారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ సామగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్టు అనుగుణంగా మెటీరియల్ అంతా ఉందా? లేదా సరిచూసుకోవాలని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు.హొ డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీఓలు తమ పర్యవేక్షణలో ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత పీఓలదేనని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలోహొ వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు అధికారుల చర్యలు


### - రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్
### - ఇసుక రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాల ఏర్పాటు
### - ఇందిరమ్మ ఇండ్లకు తీసుకొని ఉచితంగా అందించేలా చర్యలు
### - ఇసుక రీచ్ లను తనిఖీ చేసిన మైనింగ్ శాఖ కార్యదర్శి

పెద్దపల్లి,ఫిబ్రవరి15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)



జిల్లాలో అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ అన్నారు. శనివారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్వాగతించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి,జిల్లెలపల్లి గ్రామాలలో ఉన్న ఇసుక రీచ్ లను టి.జి.ఎం.డి.సి వైస్ చైర్మన్ బి.ఆర్.వి సుశీల్ కుమార్ లతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా నివారణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని,నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని,ఇసుక రవాణా జరిగే వాహనాల ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇసుక రీచ్ వద్ద 400 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మించాలని అధికారులకు సూచించారు. ఇసుక రీచ్ ల వద్ద డిస్పాచ్ సెంటర్ లను పెంచాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని,ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని,ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని,బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం జిల్లెలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసి,పిల్లలతో ముచ్చటించి వారికి పాఠ్యాంశాలను బోధించారు. ఈ తనిఖీలలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ శ్రీనివాస్,తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీవో అధికారుల అక్రమ వసూళ్లు బాధితుడి నిరసన



పెద్దపల్లి,ఫిబ్రవరి 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి రవాణా శాఖ అధికారుల అక్రమ వసూళ్లకు వ్యతిరేకంగా బసంత్ నగర్ కు చెందిన లారీ ఓనర్ అనిల్ గౌడ్ నిరసనకు దిగాడు. ప్రతినెలా మామూళ్ళు అడుగుతున్నారని ఇవ్వకపోతే కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపిస్తూ శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయం వద్ద లారీ పైకి ఎక్కి విద్యుత్ తీగలు పట్టుకుంటానని లారీ ఓనర్ అనిల్ గౌడ్ నిరసనకు దిగాడు. కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు అధికారులు ఒక్కో లారీకి నెలకు రూ. 8 వేల లంచం వసూలు చేస్తున్నట్టు ఆరోపించాడు. మామూళ్ళు ఇవ్వనందుకు తన లారీపై కేసు చేసినట్టు ఆయన ఆరోపించారు. దీంతో విసిగిపోయి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టినట్లు అనిల్ గౌడ్ తెలిపాడు. రవాణా శాఖ సిబ్బంది కిందికి దిగాలని విన్నవించినా అనిల్ గౌడ్ ఒప్పుకోకపోవడంతో పాటు తనను లంచం అడిగిన అధికారులను సస్పెండ్ చేస్తేనే దిగుతానని మొండికేశాడు. ఆర్టీవో కార్యాలయంలో అక్రమ వసూళ్లు సర్వసాధారణం అయిపోయాయని, అధికారులు భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని,దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు మామూళ్ళు వసూలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని బాధితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై ఆర్టీవో అధికారులు ఇంకా స్పందించలేదు.

## మరోసారి కులగణన సర్వే చేపట్టడం హర్షనీయం


### - టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజా కలం)కులగణనలో పాల్గొనని కుటుంబాల కోసం మరోసారి సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 16వ తేదీ నుండి 28వ తేది వరకు కులగణనకు 12 రోజులు అవకాశం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు మార్చి నెల మొదటివారంలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడంతోపాటు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం రిజర్వేషన్ల సాధనలో గణనీయమైన ముందడుగు అని పేర్కొన్నారు. బిసి కులగణన అనంతరం బిసి డెడికేషన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా 42 శాతానికి రిజర్వేషన్లను పెంచడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. ఇప్పటివరకు కుల గణన సర్వేలో పాల్గొనని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిసి సంఘాలు, కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు నమోదు చేయించాలనీ, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

### టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా




రుద్రంగి, పిబ్రవరి 15, (ప్రజాకలం ప్రతినిధి)

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ లాయక్ పాషా అన్నారు. ఇటీవల టీయూడబ్ల్యూజే హెచ్143 మూడు జిల్లాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా వేములవాడ పట్టణానికి చెందిన మహమ్మద్ లాయక్ పాషా, కోశాధికారిగా రుద్రంగి మండలానికి చెందిన గసికంటి రాజులను ఎన్నికోగా శనివారం వారిని రుద్రంగి ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యక్షుడు మహమ్మద్ లాయక్ పాషా మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందకు ప్రెస్ క్లబ్ మిత్రులకు ధన్యవాదలని, సమిష్టి కృషితో టీయూడబ్యూజే ను ముందుకు తీసుకపోవాడానికి మీవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య, ఉపాధ్యక్షుడు సయ్యద్ అలి, రుద్రంగి విలేకరులు ఎల్లాల నర్సారెడ్డి, కత్తి రాజు, అంబాటి శ్రీనివాస్, గుగ్గిళ్ళ తిరుపతి, పీసరి కిషన్, కాసోజీ విఠల్, తర్రె మునీందర్ పాల్గొన్నారు.

## పట్టపగలే ఇంట్లో బంగారం చోరీ

మెడిపెల్లి ఫిబ్రవరి 15 (ప్రజా కలం ప్రతినిధి )

మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఏనుగు పద్మ వ్యవసాయ పనులకు వెళ్లిపోయిన తర్వాత ఇంట్లో ఉన్న తన అత్త మరియు కోడలు రష్మితలు అదే గ్రామానికి తన బంధువుల ఇంటికి వెళ్లిపోయిన ఇంట్లో ఎవరు లేని సమయం లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపుల పగలగొట్టి ఇంట్లోకి చొరబడి కాబోర్డ్ లో దాచిపెట్టుకున్న ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు బాధితురాలు ఏనుగు పద్మ ఫిర్యాదు మేరకు మెడిపెల్లి ఎస్సై శ్యామ్ రాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రంథాలయంను సందర్శించిన తహసిల్దార్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజా కలం)కోరుట్ల పట్టణంలోని సీ.ప్రభాకర్ స్మారక గంధాలయంను శనివారం తాహసిల్దార్ ఇట్యాల కిషన్ సందర్శించారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో మాట్లాడి, కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించుకోవాలన్నారు. ఏవైనా పుస్తకాలు అవసరం ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. సీ.ప్రభాకర్ స్మారక గ్రంథాలయానికి మంచి పేరు తేవాలని, అభ్యర్థులకు కూడా లైబ్రరీ నిర్వాహకులు ఉచిత క్లాసులు నిర్వహించాలని సూచించారు. లైబ్రరీ కమిటీకి ఏమైనా అవసరం ఉంటే తన పరిధిలో పరిశీలిస్తానన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఘనంగా సన్మానించారు. సీ.ప్రభాకర్ స్మారక గ్రంథాలయం అధ్యక్షులు రాస భూమయ్య, గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం,డి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి లక్ష్మణ్, ఏఐటిసి భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రామిల్ల రాంబాబు, సిపిఐ పట్టణ అధ్యక్షురాలు ఎన్నం రాధా, లైబ్రరీ కమిటీ ప్రధాన కార్యదర్శి గొడికే రాజ్ కుమార్,గ్రంథాలయ కమిటీ మెంబర్స్ సాంబార్ మహేశ్, బీడీ కార్మిక సంఘం నాయకుడు ఎండి. మౌలానా, స్వేచ్ఛ సాహిత్య సేవాసమితి అధ్యక్షుడు రాస భూమయ్య,జేఏసీ రాష్ట్ర నాయకుడు పేట భాస్కర్,విద్యార్థులు మణికంఠ, మణిదీప్, బండ్ల మమత, రాస గీత, స్వర్ణ, లావణ్య, రమ్య, మనోజ్,శ్రీను,కిరణ్, తరుణ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎగుమతులతో భారత్ చరిత్ర

భారతదేశ ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఎగుమతుల్లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమన్నారు. ఎగుమతుల పరంగా భారతదేశం చరిత్ర సృష్టించే దిశగా పయనిస్తోంది. ఈ విషయంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ సమాచారం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తొలిసారిగా రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుందని భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అందించింది. భారత ఎగుమతులు పెరుగుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాజ్యసభకు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో ఎగుమతుల్లో మంచి పెరుగుదల నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా పెరుగుదల కొనసాగుతుంది. "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి" అని గోయల్ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శుక్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారతదేశ ఎగుమతులు పెరగుతున్నాయని స్పష్టం చేశారు. విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్లపైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం. దేశీయ వినియోగం పెరగడమే దీనికి కారణం. దిగుమతి చేసుకున్న వస్తువులలో పెట్రోలియం ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు ఉన్నాయన్నారు. 'ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో, దిగుమతులు స్పష్టంగా పెరుగుతాయి. ఒక ప్రాంతంలో దిగుమతులు పెరిగినప్పుడు, పరిశ్రమలు ఆ ప్రాంతం వైపు ఆకర్షితులవుతాయి. దీనివల్ల ఉపాధి పెరుగుతుంది. పెట్టుబడి కూడా పెరుగుతుంది. 2025-26 బడ్జెట్ మధ్యతరగతికి పన్ను ఉపశమనం కల్పించడం ద్వారా వినియోగ వ్యయాన్ని కూడా పెంచిందని కేంద్ర మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఎగుమతుల అద్భుతమైన పనితీరును పియూష్ గోయల్ వివరించారు. దిగుమతులు పెరగడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా ఎగుమతుల వేగం చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, 2024-25లో ఉల్లిపాయలు, టమోటా, బంగాళాదుంపలు సహా అనేక ఉద్యానవన పంటల ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉల్లిపాయ ఉత్పత్తిలో గరిష్ట పెరుగుదల 19% ఉంటుంది. దీనితో పాటు, పండ్లు, తోటల పంటలు మరియు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అయితే, మొత్తం సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువగా ఉంది. ఉల్లిపాయల విషయానికొస్తే, ఈ సంవత్సరం దాని ఉత్పత్తి 288.77 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం 242.67 లక్షల టన్నుల కంటే చాలా ఎక్కువ. టమోటా ఉత్పత్తి కూడా 215.49 లక్షల టన్నులుగా అంచనా వేశారు. బంగాళాదుంప ఉత్పత్తి 595.72 లక్షల టన్నులకు చేరుకుంటుంది. పండ్లలో, మామిడి, ద్రాక్ష, అరటి మంచి ఉత్పత్తి కారణంగా మొత్తం పండ్ల ఉత్పత్తి 1132.26 లక్షల టన్నులుగా ఉ ంటుందని అంచనా. తోటల పంటల ఉత్పత్తి 179.37 లక్షల టన్నులుగా, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 119.96 లక్షల టన్నులుగా అంచనా వేశారు. వెల్లుల్లి, పసుపు ఉత్పత్తిలో కూడా పెరుగుదల నమోదైంది. మొత్తంమీద, ఉద్యానవన ఉత్పత్తి 2024-25లో 362.09 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా, ఇది గత సంవత్సరం కంటే 2.07% ఎక్కువ. అయితే, సాగు విస్తీర్ణం గత సంవత్సరం 29.09 మిలియన్ హెక్టార్ల నుండి ఈ సంవత్సరం 28.84 మిలియన్ హెక్టార్లకు తగ్గింది. మనదేశం నుంచి పెట్రోలియం, రత్నాలు, వ్యవసాయ రసాయనాలు, చక్కెర భారీగా ఎగుమతి అవుతున్నాయి. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత ఐదు సంవత్సరాలుగా ఈ విభాగాలు ప్రపంచ మార్కెట్లలో తమ వాటాను పెంచుకున్నాయి. 2018-2023 మధ్య ఎలక్ట్రికల్ వస్తువులు, న్యూమాటిక్ టైర్లు, ట్యాప్లు, వాల్వ్లు, సెమీకండక్టర్ పరికరాల ఎగుమతులు పుంజుకున్నాయి. 2023లో పెట్రోలియం ఎగుమతులు 84.96 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2018లో 6.45 శాతంగా ఉన్న భారతదేశ మార్కెట్ వాటా గత ఏడాది 12.59 శాతానికి పెరిగింది. 2018లో 16.27 శాతంగా ఉన్న రత్నాల గ్లోబల్ షిప్‌మెంట్‌లలో దేశం వాటా గత ఏడాది 36.53 శాతానికి పెరిగింది. ఇది 1.52 బిలియన్ డాలర్ల ఎగుమతులతో దేశాన్ని అగ్రస్థానానికి చేర్చింది.

## కొనసాగుతున్న ముజ్గి మల్లన్న జాతర

నిర్మల్ : నిర్మల్ రూరల్ మండలం ముజ్గి గ్రామంలో కొనసాగుతున్న మల్లన్న జాతరలో భాగంగా మూడవరోజు రథోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మల్లన్న స్వామికి పసుపు బండారి తో ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు నిలువెత్తు బంగారంతో తులాభారం చేపట్టారు. కోరిన కోరికలు తీర్చే దేవుడు మల్లన్న స్వామని పలువురు భక్తులు పేర్కొన్నారు. రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు నిర్మల్ జిల్లా నుండే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.



## లారీ ఎక్కి విద్యుత్ తీగలు పట్టుకుంటానంటూ

# నిరసన చేస్తున్న అనిల్ గౌడ్

**కలెక్టరేట్ క్యాంటీన్ వివాదం..తారాలక్ష్మికి అన్యాయం - క్యాంటీన్ కోసం మహిళా సంఘాల మధ్య పోటీ**

**మాప్రాణం పోయినా ఉపాధిని వదులుకోము - గడువుకు ముందే ఖాళీ చేయమంటే ఎలా**

**కలెక్టరేటు క్యాంటీన్ నిర్వహకురాలు తారాలక్ష్మి**



విలేకరులతో మాట్లాడుతున్న తారా లక్ష్మి



క్యాంటీన్ ముందు నిరసన తెలుపుతున్న మహతి స్వశక్తి సంఘం మహిళలు



ప్రస్తుతం క్యాంటీన్ నిర్వహిస్తున్న మహిళలు

పెద్దపల్లి,ఫిబ్రవరి15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేటులోని క్యాంటీన్ నిర్వహణ విషయంలో వివాదం చెలరేగింది. తమను పనిగట్టుకొని క్యాంటీన్ ఖాళీ చేయించాలని చూస్తున్న వారి నుండి రక్షించాల్సిన అధికారులే తమ పొట్టకొడుతున్నారని క్యాంటీన్ నిర్వహకురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తమకు ఇచ్చిన ఒప్పందం పూర్తికాకుండానే రాజకీయ అవసరాల కోసం తనకు ఉపాధి లేకుండా చేయాలని జరుగుతున్న ప్రయత్నాల నుండి కాపాడాలని నిర్వహకురాలు కన్నీటి పర్యాంతమయ్యింది. ఈ ఘటనకు సంబందించిన విషయాలు ఇలా ఉన్నాయి సమీకృత కలెక్టరేటు భవనంలోని మొదటి అంతస్తులో గల 219 నంబరు గల గదిని క్యాంటీన్ నిర్వహన కోసం అప్పటి జిల్లా కలెక్టరు ముజామ్మిల్ ఖాన్ 2014లో కేటాయించారు. ఆ తర్వాత టెండర్లను పిలిచి,టెండరు దక్కించుకున్న బొంతు తారాలక్ష్మికి మూడేళ్ళ గడవుతో ఒప్పంద పత్రం ఇచ్చారు. టెండరు దక్కించుకున్న తారా లక్ష్మికి మహతి మహిళా స్వశక్తి పేరుతో క్యాంటీన్ ప్రారంభించింది. శుభ్రత,పదార్థాల నాన్యత విషయంలో రాజీ పడకుండా స్వచ్ఛమైన టిఫిన్,భోజనం,ఇతర పదార్థాలు రుచికరంగా అందించడంతో కొద్దికాలంలోనే క్యాంటీనుకు మంచి పేరు వచ్చింది. ఇంతలోనే కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ బదిలిపై వెళ్ళిపోయారు. ఆ తర్వాత తారాలక్ష్మికి కష్టాలు ప్రారంభమయ్యాయి.

**క్యాంటీన్ ఖాళీ చేయాలని ఒత్తిడి**

ఉన్నఫలంగా క్యాంటీన్ ఖాళీ చేయాలని గతకొద్ది రోజుల క్రితం కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టరు తారాలక్ష్మికి నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఎందుకు ఇచ్చారో అనే విషయాన్ని మాత్రం తమకు తెలపలేదని తారాలక్ష్మికి పేర్కొన్నది. ఇదే విషయమై కలెక్టరుతో మాట్లాడాలని ప్రయత్నించినా అనుమతించలేదని కన్నీటి పర్యాంతం అయ్యింది. దీంతో చేసేది లేక కోర్టును ఆశ్రయించినట్లు వివరించింది.

**కోర్టు ఆదేశాలను కాదని...** గడువు ముగిసేదాక క్యాంటీన్ కొనసాగించుకోవచ్చునని కోర్టు విస్పష్ట తీర్పు ఇచ్చింది. తీర్పు కాపీలను పోస్టు ద్వారా కలెక్టరు కార్యాలయానికి పంపించినట్లు తారాలక్ష్మి తెలిపారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో పదిహేను రోజులుగా మూసి ఉన్న క్యాంటీనుకు శుక్రవారం తెరిచి తారాలక్ష్మి పూజా కార్యక్రమాలను చేసుకొని తాళం వేసుకొని వచ్చింది. అయితే మరుసటి రోజు ఉదయం క్యాంటీనుకు వెళ్ళిచూడగా తాను వేసిన తాళాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి మరో తాళాన్ని వేసారని తెలిపింది.

**కలెక్టరే పెట్టుకోమన్నారు**

ఇది ఇలా ఉండగా అదే ప్రాంగణంలో మరో మహిళా సంఘానికి చెందిన మహిళ క్యాంటీన్ ప్రారంభించింది. అయితే తాళం పగులగొట్టినవారితో మాకు సంబందం లేదని,అధికారికంగా మాకు ఎలాంటి అనుమతులు లేకపోయినా కలెక్టరు చెబితేనే తాము క్యాంటీన్ ప్రారంభించామని మీడియాకు తెలిపింది. పాత నిర్వహకులతో మాకు ఎలాంటి వివాదాలు లేవని వెళ్ళిపొమ్మంటే వెళ్ళిపోతామని స్పష్టం చేశారు.

**పోలీసులకు తారాలక్ష్మి ఫిర్యాదు**

తమ గదికి వేసిన తాళాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారని పేర్కొంటూ తారాలక్ష్మి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తమ పొట్ట కొట్టాలని చూస్తున్న వారితో తుది శ్వాస వరకు పోరాటం చేస్తానని,మరోసారి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాని తారాలక్ష్మి పేర్కొంది. ఈ విషయంపై అధికారులు ఇంకా స్పష్టమైన కారణాలు తెలపలేదు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని

# జిల్లా విద్యాధికారికి వినతి




జగిత్యాల ఫిబ్రవరి 15 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా విద్యాధికారి కె. రాము గారికి టి ఏస్ యు టి ఎఫ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు తిరుకోవెల శ్యామ్ సుందర్, డా. టి. శ్రీనివాస్ ప్రతినిధ్యం చేశారు. కార్యక్రమంలో భాగంగా కుల గణన సర్వేలో సెలవులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని, గత వేసవి సెలవులలో ఎన్నికల విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని,ఎన్నికల విధులు సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని,6నెలలలోపు రిటైర్మెంట్ అయ్యేవారికి, గర్భిణీలకు, దీర్ఘకాలిక రోగులకు ఎన్నికల విధులనుండి మినహాయించలని తెలిపారు.

# 20న ఆర్టిజన్ కార్మికులు విద్యుత్ సౌద ముట్టడి

**- విజయవంతం చేయాలని ఆర్టిజన్ జేపీసీ పిలుపు**



పెద్దపల్లి,ఫిబ్రవరి15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయ పరమైన హక్కుల సాధన కోసం ఈనెల 20న తెలంగాణ విద్యుత్ సౌధ ముట్టడికి పిలుపునిచినట్లు పెద్దపల్లి జిల్లా ఆర్టిజన్ జేఏసీ నాయకులు తెలిపారు. ఈమేరకు శనివారం పెద్దపల్లి ఎస్ ఈ కార్యాలయం వద్ద ముట్టడి పోస్టర్లు ఆవిష్కరించారు. జిల్లా నుండి ఆర్టిజన్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టివిఏసీ జేఏసీపెద్దపల్లి ఛైర్మన్ మల్ల కిషన్ రెడ్డి,కో ఛైర్మన్ ఎల్లయ్య, వై.రమేష్,బి.శ్రీనివాస్,తిరుపతి,పూసల రాజ్ కుమార్,ఈర్ల సదయ్య, దుడపాక ఓదెలు,వేణుగోపాల్, ట్రాన్స్కో రమేష్,రవి,నిరంజన్,తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురి కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 15( ప్రజా కలం ప్రతినిధి )

కోరుట్లనియోజకవర్గంఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన ఇరువురు ఇటీవల మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మండల కేంద్రం ఇబ్రహీంపట్నం కు చెందిన ముక్కెర శ్రీనివాస్ తల్లి ఇదే గ్రామానికి చెందిన తోట ముత్తన్న లు ఇటీవల మరణించారు జువ్వాడి కృష్ణారావు ఇరువురి స్వగృహాల్లో కుటుంబ సభ్యులను పరామర్శించారు కృష్ణారావు వెంట ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి ఏ ఎం సి వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగామ్ గంగాధర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పిరి అశోక్, రెబ్బటి రాజశేఖర్, బర్కం మనోజ్,మధు,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు

# కట్టుదిట్టమైన చర్యలు

**- అదనపు కలెక్టర్ డి.వేణు - గంజాయి తో పాటు గుడుంబా నివారణకు చర్యలు**





పెద్దపల్లి,ఫిబ్రవరి15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు,గంజాయి సాగు నివారణ చర్యలు,మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు,మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు,డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని,డ్రగ్స్,ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని అన్నారు. విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు,డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు,మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని,పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని,మాదక ద్రవ్యాల రవాణా,సాగు,వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయితో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స,కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని,అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు,మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావి తరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పన,బర్డ్ ఫ్లూ బ్రదర్ అంశాలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి.క్రిష్ణ,గోదావరి ఖని ఏసీపీ ఏం.రమేష్,జిల్లా అటవీ అధికారి శివయ్య,జిల్లా ఆబ్కారి శాఖ అధికారి మహిపాల్ రెడ్డి,కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు కరాటే మార్షల్ ఆర్ట్స్ అవగాహన తరగతులు

గోదావరిఖని, ఫిబ్రవరి 15: (ప్రజా కలం ప్రతినిధి)

జీడికే 11 ఇంక్లైన్ లోని మహిళా ఉద్యోగులకు స్వీయ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్ నందు అవగాహన కల్పించుటకు కరాటే శిక్షణ తరగతులను జీఎం లలిత్ కుమార్ ఆదేశానుసారం శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఓటుజి శ్రీ గోపాల్ సింగ్ హాజరై కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యస్.ఓటు జిఎం గోపాల్ సింగ్ మాట్లాడుతూ.. జీడీకే 11 ఇంక్లైన్ లో పనిచేస్తున్న 27 మంది మహిళ ఉద్యోగులు భూగర్భ గనిలో మరియు వివిధ హోదాలో పని చేయుచున్నారనీ పని చేసే స్థలంలో వీరు మానసిక ఒత్తిడికి గురి కాకుండా అన్ని రంగాలలో ముందు ఉండడానికి స్వీయ రక్షణ ఎంతో అవసరమని మహిళలు అని రంగాలలో ముందుండే విధంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో వారిలో మానసిక, శారీరక దారుఢ్యం పెంపొందించుటకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ చిలక శ్రీనివాస్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, మేనేజర్ బి. మల్లేశం, సేఫ్టీ అధికారి మెరుపురి మల్లేష్, ఫిట్ సెక్రటరి సుదముల రాజు, సంక్షేమ అధికారి రవీందర్, కుంగ్ ఫు మాస్టర్లు రాజేశం, రాములు పాల్గొన్నారు.



## కాబోయే పెళ్లికూతురును దీవించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తల్లాడ ఫిబ్రవరి 15 (ప్రజా కలం న్యూస్ ):

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాగం నరసింహారావు, విజయమ్మ దంపతుల కుమార్తె సంధ్య వివాహం 16వ తేదీన జరగనుంది. ఈ సందర్భంగా నూతన వధువుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి. గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, సిపిఎం పార్టీ నాయకులు పులి వెంకట నరసయ్య, సూదా హనుమంతు రావు, గోవిందు సురేష్, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా ఉన్నారు.

## భార్య గొంతు నులిమి హత్య చేసిన భర్త :

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజా కలం)

భార్యను భర్త హత్య చేసిన ఘటన ధర్పల్లిలో చోటు చేసుకుంది. వినోద్ అతని భార్య అనూష, ఇద్దరూ పిల్లలతో కలిసి ధర్పల్లిలో నివాసం ఉన్నారు. శుక్రవారం అర్ధరాత్రి వినోద్ పిల్లలు చూస్తుండగానే భార్య గొంతు నులిమి హత్య చేసి, అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రామకృష్ణ దర్యాప్తు చేపట్టారు. నిందితుడు పరారీలో ఉన్నాడు. పిల్లలు తండ్రి హత్య చేసినట్లు పోలీసులకు చెప్పడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజా కలం)


తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందను నిజామాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. షిర్డీ సాయిబాబా దర్శనానికి రైల్లో వెళుతూ నిజామాబాద్ రైల్వేస్టేషన్లో కొద్ది సేపు ఆగిన ఆమెను బార్ ప్రతినిధి బృందం కలిశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల జీవితాల్లో వెలుగుల కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్

**- మహరాజ్ జయంతి వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ**

(నందిగామ ఫిబ్రవరి 15 ప్రజాకలం ప్రతినిధి)

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు మరువలేనివి కొండల ప్రాంతాల్లో నివసిస్తున్న బంజారాలకు తాండాలలో నివాసం



ఏర్పాటు చేయడంలో సంత్ సేవాలాల్ చేసిన పోరాట ఫలితమే అని బంజారాల ఆరాధ్య దైవం అని బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జాతికి చూపిన మార్గం అమోఘమని నందిగామ తాజా మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ స్పష్టం చేశారు. శనివారం సేవలాల్ జయంతిని పురస్కరించుకొని నందిగామ మండల కేంద్రంలోని బండ కుంట తండా, పెద్దకుంట తండాల్లో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు జీవం పోశారన్నారు. ఈ వేడుకలో పలువురు గిరిజన నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలు అమోఘం

**- తాటిగడ్డ తండాలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు**
**- ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

(నందిగామ ఫిబ్రవరి 15 ప్రజాకలం ప్రతినిధి)

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనులు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నందిగామ మండల పరిధిలోని తాటిగడ్డ తాండలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై భవాని మాత మరియు సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపించిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడలు నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, రాందాస్ నాయక్, భద్రు నాయక్, శ్రీను నాయక్, తాండవాసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా జరిగిన కళ్యాణపు సాంబశివరావు సంస్కరణ సభ

**- పాఠశాల ఫౌండేషన్ సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ**
**- పదిమందికి సహాయం చేయాలన్న తత్వం, వ్యక్తిత్వం ఆయనది**
**- కళ్యాణపు సంస్మరణ సభలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు**

తల్లాడ ఫిబ్రవరి 15 (ప్రజా కలం న్యూస్ ):

పదిమందికి సాయపడాలన్న తత్వం, వ్యక్తిత్వం కళ్యాణపు సాంబశివరావుదని తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పేర్కొన్నారు.. తల్లాడ మండలం గూడూరు గ్రామంలో పాఠశాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కళ్యాణపు సాంబశివరావు సంస్కరణ సభ ఆ గ్రామంలో శనివారం ఘనంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు హాజరై సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదిమందికి సహాయం చేయాలన్న తత్వం గల మంచి సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి సాంబశివరావు అని అటువంటి మంచి వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఏదేమైనా మనిషి పుట్టుక ఎంత నిజమో,మరణము కూడా అంతే నిజమని, కానీ చిన్న వయసులోనే మరణించడం అనేది చాలా బాధాకరమైన సంఘటనని ఇటువంటి సేవా స్వభావం కల వ్యక్తులు అరుదుగా ఉంటారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు,నేను చెప్పిన ప్రతి ఒక్కరికి ఆయన తన ఆర్గనైజేషన్ ద్వారా చాలామంది పేదవారికి సహాయపడ్డారని అటువంటి మంచి గుణగణాలు కలిగిన వ్యక్తిని కోల్పోవడం నిజంగా మా దురదృష్టమని ఈ సందర్భంగా ఆయన తన విచారాన్ని వ్యక్తం చేశారు.



అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేస్తూ,కళ్యాణపు సాంబశివరావు ఆశయ సాధనలో భవిష్యత్తులో మా సహాయ సహకారాలు తప్పక ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల కార్యదర్శి మరియు మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్,బాలాజీ,నరేందర్ ఉపాధ్యాయులు పులి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

## బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్...!!



**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 15(ప్రజాకలం ప్రతినిధి :)

లంబాడీల ఆరాధ్య దేవుడు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని పురస్కరించుకొని నవాబ్ పేట్ మండలం కేశపల్లి తండాలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని సంత్ సేవాలాల్ మహారాజ్ కి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన బిడ్డలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఆ మహనీయుడు చూపిన ఆదర్శమార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనందరం కృషి చేయాలన్నారు. అనంతరం లంబాడీల సాంస్కృతిక నృత్యాలు, వేషధారణ, సంస్కృతి సంప్రదాయాలు, కట్టుబాట్లపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చేర్మెన్ రాథోడ్ గీతాసింగ్, పిఎసిఎస్ చేర్మెన్ పోలీస్ రాంరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,గిరిజన సోదరసోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతమోల్ల దయాకర్ రెడ్డి**


వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 15(ప్రజాకలం ప్రతినిధి )

బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ నవాబు పేట్ మండల అధ్యక్షులు అంతమోల్ల దయాకర్ రెడ్డి,పార్టీ ముఖ్య సలహాదారు మందుల విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఘనపురం శాంత్ కుమార్ అన్నారు. శనివారం నవాబ్ పేట్ మండలంలోని పులుమామిడి గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీకి అభినందనలు తెలియజేస్తూ రాబోవు కాలం బిఆర్ఎస్ పార్టీదే అని కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. పులిమామిడి గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎస్. రాఘవేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా అమృత్ రెడ్డి,డి. సురేష్ ,ఉపాధ్యక్షులుగా యు అమరేందర్,ఎండి ఇబ్రహీం,ప్రధాన కార్యదర్శిగా చిన్నోళ్ల రవీందర్ రెడ్డి, కార్యదర్శిగా శ్రీకాంత్,ఎల్.లక్ష్మణ్, కోశాధికారిగా మణిందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా ఎల్. సాయికుమార్,సోషల్ మీడియా ఇన్చార్జ ఎండి షాబాజ్,ఎస్సీ సెల్ అధ్యక్షులుగా అనంతయ్య, బీసీ సెల్ అధ్యక్షులుగా జి .లక్ష్మయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా



ఎండి .అఫ్రోజ్ ఖాన్,రైతు అధ్యక్షులుగా ఉరడి,శేఖర్, యువజన విభాగం అధ్యక్షులుగా ఎండి సాదక్ ,అధికార ప్రతినిధులుగా ఎస్. రవి, మహిళా విభాగం అధ్యక్షులుగా షాహిదాబేగం ,కార్యవర్గ సభ్యులుగా మధుసూదన్ రెడ్డి, రాజ్ కుమార్, ప్రభాకర్ ,చరణ్, ఫిర్దోసా?న్ ,శ్రీనివాస్,శివ శంకర్ రెడ్డి తో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దాన అనిల్ కుమార్,సీనియర్ నాయకులు పర్మ రెడ్డి,బుచ్చిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిరపకు గిట్టుబాటు ధర కల్పించాలి



తల్లాడ, ఫిబ్రవరి 15 (ప్రజా కలం న్యూస్): తల్లాడ మండలంలో పలుచోట్ల తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో మిర్చి కల్లాల వద్ద రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఒక ఎకరం మిర్చి పండించడానికి సొంత భూమి ఉంటే 2,50,000 పైగా ఖర్చు అవుతుందని కౌలు రైతులకు అదనంగా కౌలు ఉంటుంది అనేక ప్రకృతి వైపరీత్యాలు చీడ పీడల తట్టుకొని ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు లేకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని ఒక్కొక్క ఎకరానికి 15 క్వింటాల లోపు మాత్రమే దిగుబడి వస్తుందని క్వింటాల్కు 13000 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని ఒక్కో ఎకరం సాగు చేసినా రైతుకు తన శ్రమతో పాటు లక్ష రూపాయలను నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని ప్రభుత్వం వెంటనే మిర్చి రైతులను ఆదుకోవాలని నాఫెడ్ ద్వారా క్వింటా 25 వేలకు కొనుగోలు చేయాలి అని అన్నారు. ఈనెల 18వ తేదీన ఉదయం 9 గంటలకు కలెక్టర్ ఆఫీస్ ఖమ్మం వద్ద జరిగే ధర్నాను మిరప రైతుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు పులి వెంకట నరసయ్య కొమ్మినేని వెంకటేశ్వరరావు, సూద హనుమంతరావు, చెన్ను భాస్కర్, పిన్ని వీరయ్య, గోవింద్ వీరయ్య గోవింద శీను గోవింద నరసయ్య, మాగం వెంకటేశ్వర్లు, సుంకర నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజా కలం)

నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నూడా ఛైర్మన్ కేశవేణు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినుపించుకొని ఘనంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 50 మంది నాయకులు, కార్యకర్తలు రక్త దానం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఛైర్మన్ తాహేర్ బిన్, రత్నాకర్, జావిద్ అక్రమ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజా కలం)

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. వినాయకనగర్లోని సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల బాధ్యులు, జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## డీసీసీ భవన్లో రక్తదాన శిబిరం



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజా కలం) నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ భవన్లో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులైన మహమ్మద్ షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ భవన్లో ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కేశ వేణు, 24వ వార్డు కాంగ్రెస్ నాయకులు కస్తూరి గంగరాజు, పోలఉష, పాల శంకర్, గంట్యాల శ్రీకాంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజా కలం) బీజేపీ కార్యాలయంలో శనివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, పార్టీ నాయకులు సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. దినేష్ మాట్లాడుతూ ప్రజలకు ఆత్మగౌరవాన్ని కలిగించి, నిజాయితీ, న్యాయం, ధర్మ మార్గాన్ని ప్రబోధించిన సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో యువత నడవాలని అన్నారు.

## తాండ్ర వినోద రావును కలిసిన చల్లా నాగులు..

తల్లాడ, ఫిబ్రవరి 15 (ప్రజాకలం న్యూస్): తల్లాడ మండల అధ్యక్షుడు చల్లా నాగులు, మండల నాయకులు రాయల రమేష్, పులి వెంకటేశ్వరరావు, అవుల వేణు, చౌడ నాగేశ్వరావు, కటికి నరసింహారావు, మంగరాయ రామకృష్ణ తదితరులు ఎన్నికల దృష్ట్యా బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావుని శనివారం ఖమ్మం క్యాంప్ కార్యాలయంలోకలవడం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## దర్గా స్థలాన్ని కాపాడండి: ఎంఐఎం

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 (ప్రజా కలం)నిజామాబాద్ ఎంఐఎం నగర అధ్యక్షుడు మహమ్మద్ షకీల్ అహ్మద్ శనివారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిశారు. నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలోని దర్గా, స్మశాన వాటిక స్థలంలో అక్రమంగా మొరం తవ్వుతున్నారన్నారు. స్థలాన్ని కాపాడాలని కోరుతూ కలెక్టరు వినతిపత్రాన్ని ఇచ్చారు. స్మశాన వాటిక అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.10 కోట్లు నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ గారికి వివరించారు.

## పాస్టర్ దేవ సహాయం కు ఆర్థిక సాయం అందించిన టిసిసి సభ్యులు..



తల్లాడ, ఫిబ్రవరి 15 (ప్రజా కలం న్యూస్): గొల్లగూడెం గ్రామంలో పాస్టర్ దేవ సహాయంకి ఆర్థిక సాయం అందించిన తల్లాడ టిసిసి కమిటీ సభ్యులు. గత వారం రోజుల నుండి అనారోగ్య తో బాధపడుతున్న పాస్టర్ దేవ సహాయం అంతేకాకుండా తల్లాడ మండలంలో టిసిసి సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపకులు బి స ప్ సుదర్శన్ టీ సిసి రాష్ట్ర కోశాధికారి పాస్టర్ మేకల ప్రసాద్ రావ హకారంతో సహాయాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్రదర్ కే ఇశ్రాయేలు గుంటి బాబు ఆనందరావు, కృష్ణ కృష్ణ.క్రైస్తవులు పాల్గొన్నారు.

## మాగం సంధ్యాను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్..



తల్లాడ ఫిబ్రవరి 15 ప్రజా కలం న్యూస్ తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మాగం నరసింహారావు, విజయమ్మ దంపతుల కుమార్తె సంధ్య వివాహం 16వ తేదీన జరగనుంది. ఈ సందర్భంగా నూతన వధువుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా, మద్దిబోయిన పంపాద్రి, గ్రామస్తులు ఉన్నారు.

## సంత్ సేవాలాల్ ఆలయానికి నయా బోరు

### - హామీ ఇచ్చిన సదర్ శ్రీను

### యువతకు ఆదర్శం యువ నాయకుడు సదర్ శ్రీను



( నందిగామ ఫిబ్రవరి 15 ప్రజాకలం ప్రతినిధి )


నందిగామ మండల పరిధిలోని పెద్దగుట్ట తండాలోని సంత్ సేవలల్ ఆలయానికి కొత్త బోరు వేయిస్తానని తాండ వాసులకి హామీ ఇచ్చారు.ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎదురు చూడకుండ వెనకబడిన గిరిజన తండా వాసులకు మనోధైర్యం ఇస్తూ తండాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తనని నందిగామ మండల సదరు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సదర్ శ్రీను తెలియజేశారు. గిరిజన ప్రజలకు సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు మరువలేనివని బంజారా సంస్కృతికి సంప్రదాయాలకు ఆయన మూలమని ఆయనని కొనియాడారు. ఈ వేడుకల్లో అగ్గి మహేష్ గౌడ్, గంగిశెట్టి ప్రవీణ్, హనియా నాయక్, శ్రీను నాయక్, నరసింహ తాండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలల్ జయంతి

### ప్రత్యేక స్థలం కేటాయింపు కోసం ప్రభుత్వానికి విన్నపము

మెదక్ జిల్లా, ఫిబ్రవరి 15, పెద్ద శంకరం పేట, ప్రజా కలం ప్రతినిధి

మెదక్ జిల్లా పెద్ద శంజరంపేట మండల కేంద్రం లో బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవలల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ అనంతరం మండల ఎస్. టి .సెల్ అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ మండలంలో 13 తాండాలు ఉన్నప్పటికి మా లంబాడ సమాజానికి మరియు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించుకోవడానికి సరైన స్థలం కేటాయించమని గత ప్రభుత్వాన్ని ఎన్నో మార్లు విన్నవించినా పట్టించుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా గౌరవ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు దయ తలచి మండలకేంద్రం లో స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో రామావత్ గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి రాజు,పాతులోతు విట్టల్, పులియ నాయక్, దేనియ నాయక్, వి.చిన్న, ఈశ్వర్ నాయక్, బంజారా నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా లూర్ధుమాత పుణ్యక్షేత్ర 28వ వార్షికోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మహా.ఘన.డా. సగిలి ప్రకాష్ డి.డి

తల్లాడ, ఫిబ్రవరి 15(ప్రజా కలం న్యూస్ ):

తల్లాడ పట్టణంలో జాతీయ రహదారి ప్రక్కనే వెలసిన లూర్దుమత పుణ్యక్షేత్రం నందు ఈ లూర్దుమాత దేవాలయంలో ప్రతి సంవత్సరం ఘనంగా ఫిబ్రవరి 13,14,15 తేదీలలో మూడు రోజులు పాటు వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు జరుగుతాయి.అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా వేడుకలు ఘనంగా జరిగాయి.శనివారం ఆఖరి రోజు సమిష్టి దివ్య బలి పూజ కార్యక్రమానికి లూర్దుమాత విచారణ గురువులు ఫాదర్ అజయ్. స్వాగతం పలుకుతూ బిషప్ సగిలి ప్రకాష్ తండ్రిని ఆహ్వానించారు.సగిలి ప్రకాష్ చివరి ఆశీర్వాద ప్రార్థన చేసి సగిలి ప్రకాష్ తండ్రిసే నూతనంగా 50 మంది విశ్వాసులకు దివ్యసప్రసాధన స్వీకరణ ఇచ్చి . ఆయన మాట్లాడుతూ ఈ దేవాలయం శాంతికి ప్రేమానురాగాలకి నిలయం అని తెలియపరిచారు. తదుపరి రెవ.ఫాదర్.మూకర ఏలియాస్.నా గురుత్వ సిల్వర్ జూబ్లీ కృతజ్ఞతగా 34 అడుగుల సిలువ స్వరూప నిర్మాణాన్ని సహకారం చేశారు.బిషప్ సగిలి ప్రకాష్.వెల్లటూరి అమృత్ ఓ.సి.డి ఆంధ్ర తెలంగాణ ప్రొవిషియల్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.



అంతేకాకుండా మూడు రోజుల నుంచి ఎంతోమంది భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.రెండు రోజులు పాటు మహా అన్నదానాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు.చివరగా ఈ మూడు రోజుల నుంచి సంఘస్తులు భక్తులకు సంఘ పెద్దలకు.మరియా దళం సభ్యులకు.తల్లాడ లో లూర్దు మాత విచారణ గురువులు ఫాదర్ అజయ్. సహాయ ఫాదర్ మరియన్న. ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విచారణ నుంచి వచ్చినటువంటి ఫాదర్స్ కమ్యూనిటీ సిస్టర్స్ పంతులుగార్లు సంఘస్తులు భక్తులు పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల్లో బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టాలి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

ఖమ్మంఫిబ్రవరి 15( ప్రజా కలం న్యూస్)

కుల గణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వెంటనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయటం వలన ఉపయోగం ఉండదన్నారు. చట్టం చేయటం ద్వారానే బిసి లకు న్యాయం జరుగుతుందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం కుల గణనను వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. బిసిలకు అన్యాయం చేస్తున్నది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమన్నారు. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కలు, కుల గణన చేపట్టాల్సిన బాధ్యత కేంద్రానిదే అన్నారు. బిజెపి నాయకులు ఇక్కడ బిసిల గురించి మొసలి కన్నీరు కార్చటం కాదు, బిసిలపై నిజంగా ప్రేమ ఉంటే నరేంద్ర మోడీని ఒప్పించి దేశవ్యాపితంగా కుల గణన చేపట్టాలని ఆయన సవాల్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




మాట్లాడుతూ మిర్చి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, క్వింటాల్‌కు కనీసం 25 వేల రూ.లు ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం వచ్చే బడ్జెట్‌లో తగిన విధంగా నిధులు కేటాయించాలన్నారు. బడ్జెట్‌లో నిధులు యివ్వకుంటే ప్రభుత్వానికి నిరసనలు తప్పవన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, డివిజన్ కార్యదర్శులు మడుపల్లి గోపాల్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు నివాసం వద్ద ఎమ్మెల్సీ కవితకు అపూర్వ స్వాగతం

ఖమ్మం ఫిబ్రవరి 15( ప్రజా కలం న్యూస్ ) రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం బురహాన్ పురం నివాసం వద్ద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అపూర్వ స్వాగతం పలికారు.పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు శనివారం ఖమ్మం నగర పర్యటనకు వచ్చిన కవిత ఎంపీ రవిచంద్ర ఆహ్వానం మేరకు మధ్యాహ్నం ఆయన నివాసాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు, పలువురు ప్రముఖులు, పార్టీ శ్రేణులు,ఆయన శ్రేయోభిలాషులు, అభిమానులు కవితకు ఘన స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చారు, గులాబీ పూలు జల్లారు.ఎమ్మెల్సీ కవిత రాక సందర్భంగా ఎంపీ రవిచంద్ర నివాసం, పరిసరాలు “జై తెలంగాణ జైజై తెలంగాణ”, “వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి”, “జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్”అనే నినాదాలతో హోరెత్తింది.ఎంపీ రవిచంద్రతో పాటు పలువురు ప్రముఖులు కవితకు పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, పార్టీ సీనియర్ నాయకులు దిండిగాల రాజేందర్, లింగాల కమల్ రాజ్, గుండాల కృష్ణ (ఆర్జేసీ),ఉప్పల వెంకట రమణ,పారా నాగేశ్వర్ రావు, బమ్మెర రాంమూర్తి, గుండ్లపల్లి శేషగిరిరావు, పగడాల నరేందర్, తక్కళ్లపల్లి అశోక్ రావు తదితరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ కవితకు చీర సారే బహుకరించి గౌరవించారు, ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన

### - వైద్య శిభిరంలో 450 మందికి వైద్య పరీక్షలు

### - జమాతే ఇస్లామి పట్టణ అధ్యక్షులు అబ్దుల్ హై జావిద్




పెద్దపల్లి,ఫిబ్రవరి 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జమాతే ఇస్లామీ హింద్ పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో శనివారం ఫారాన్ కాంప్లెక్స్ లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన లభించిందని పట్టణ అధ్యక్షులు అబ్దుల్ హై జావీద్ అన్నారు.లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చున్ మెడ్ కేర్ ఆసుపత్రి ,న్యూ పల్స్ ఆసుపత్రి,శరత్ మ్యాక్సీ విజన్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిభిరాన్ని నిర్వహించామన్నారు. హృదయ సంబంధిత చికిత్స విభాగంలో 152 మందికి పరీక్షలు,సాధారణ ఆరోగ్య సమస్యల విభాగంలో 123 మందికి,ఎముకలు,కీళ్ల సమస్యల విభాగంలో 52 మందికి,కంటి పరీక్షలు 134 మందికి,పళ్లు,నోటి సంబంధిత చికిత్స విభాగంలో 67 మందికి,శిశువుల, పిల్లల ఆరోగ్య సేవల విభాగంలో 54 మందికి,మహిళల ఆరోగ్య సేవల విభాగం లో 72 మందికి మొత్తం సుమారు 450 మందికి పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొని డాక్టర్ల బృందానికి శాలువలతో సత్కరించారు.


ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోపగోని సారయ్య గౌడ్,సయ్యద్ మస్రత్,మొహమ్మద్ ఖాలీమోద్దీన్,జావీద్ అలీ అజ్మీ,పిల్లల వైద్య నిపుణులు డా.జునైద్,డా.రుహి,డా.ఫహాద్, డా.రాజ్ కుమార్,ఫార్ప్యాన్ మెడ్ కేర్ ఆసుపత్రి క్యాంపు ఇంచార్జి గజవెల్లి గణేష్,జమాతే ఇస్లామీ హింద్ పట్టణ కార్యవర్గ సభ్యులు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో ఎంపి రఘురాం రెడ్డి పర్యటన

ఖమ్మం ఫిబ్రవరి 15( ప్రజా కలం న్యూస్ ) ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించమన్నారు. ఉదయం 9 గంటలకు ఖమ్మం చేరుకుంటారు. మధిర, ఖమ్మం నియోజకవర్గాల్లో పలు ప్రైవేట్ కార్యక్రమాలకు, శుభకార్యాలకు హాజరవుతారు. ఈ మేరకు నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయం నుంచి శనివారం ఓ ప్రకటన విడుదలైంది.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



పాలేరు ఫిబ్రవరి 15( ప్రజా కలం న్యూస్) శనివారం వనవారి కృష్ణాపురం వాస్తవ్యులు శ్రీ తుపాకుల.యలగొండ స్వామి శ్రీమతి రమాదేవి గార్ల కుమారుడు వంశీకృష్ణ సాయి తనుశ్రీ వివాహ కార్యక్రమం ముస్తఫా నగర్ లోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ నందు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి ,యువజన కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహా రాజు జయంతి వేడుక




పాలేరు ఫిబ్రవరి 15( ప్రజా కలం న్యూస్) గంగబండతండ గ్రామం లో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 286 వ జయింతి బోగ్ బండరో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సేవలాల్ మహారాజ్, జాతి గొప్పతనం గురించి బంజర నాయకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బానోతు కిషన్ నాయక్ వద్య సొమ్లా నాయక్ వద్య సైదులు వద్య జగిత్యానాయక్ వద్య నాగేశ్వరరావు బానోతు శ్రీను బానోతు చాంప్లా బానోతు రంగులాల్ వద్య సైదులు వద్య లక్ష్మతి బానోతు మోతిలాల్ వద్య వెంకటేష్ వద్య రవిందర్ వద్య హరి వద్య మల్సుర్ బదావత్ వెంకన్న కిషోర్ సాయి హలవత్ సత్య నారాయణ, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్ లో ప్రతిభ కనబరచిన గాయత్రి విద్యార్థులు

### రాష్ట్ర స్థాయి 5వ ర్యాంక్

పెద్దపల్లి,ఫిబ్రవరి 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు ఇటీవల నిర్వహించిన ఒలింపియాడ్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 4వ తరగతి విద్యార్థి భూక్యా జశ్వంత్ స్టేట్ 5 వ ర్యాంక్,భావన, ఆద్య లకు జిల్లా 2 వ ర్యాంక్ లు,8వ తరగతికి చెందిన జంగపల్లి సాత్విక,6వ తరగతికి చెందిన ఎ. సాత్విక్ తేజ లకు జిల్లా కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.శనివారం హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్,ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా వీరికి అవార్డులు ప్రదానం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో ప్రతి విద్యార్థి ఒక ఉన్నత స్థానం లో నిలవాలంటే సంబంధిత పోటీ పరీక్షలు రాయాల్సిన అవసరం ఉందన్నారు.అందువల్ల విద్యార్థులను భవిష్యత్ లో రాయబోయే పోటీ పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి,వారిలో ఆత్మ విశ్వాసం నింపే ఆలోచనతో పలు రకాల ఒలింపియాడ్ పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.ప్రతీ సంవత్సరం ఇలా పలువురు విద్యార్థులు జాతీయ, రాష్ట్ర,జిల్లా స్థాయి ర్యాంకులు సాధించడం ఒక ఆనవాయితీగా మారిందన్నారు.అవార్డులు అందుకున్న విద్యార్థులను,విద్యార్థులను ప్రోత్సహించి,ఉత్తమ ర్యాంకులు సాధించేలా కృషి చేసిన మ్యాథ్స్ టీచర్ రజియుద్దీన్ లను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# వంశీని పక్కాగా బుక్ చేస్తున్నారే..



విజయవాడ : వల్లభనేని వంశీ అరెస్టుపై టీడీపీ, వైసీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ నేతలు ఖండిస్తుంటే.. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయ్యిందని టీడీపీ నాయకులు స్పష్టం చేస్తున్నారు. లిస్టులో మరికొందరు ఉన్నట్టు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. కిడ్నాప్, దాడికి సంబంధించిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.. వంశీకి నోటీసులు ఇచ్చారు. వంశీని అరెస్టు చేస్తున్నట్టు ఆయన భార్యకు పోలీసులు తెలియజేశారు. అయితే ఈ వ్యవహారంపై వైసీపీ, టీడీపీ మధ్య డైలాగ్ వార్ జరుగుతోంది. వంశీ అరెస్టును వైసీపీ ఖండించగా.. టీడీపీ నాయకులు సమర్థిస్తున్నారు.'వంశీ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం. ఉపసంహరించుకున్న కేసులో అరెస్ట్ ఏంటి. కక్షపూరిత రాజకీయాలు ఉండకూడదు. ఇలాంటి రాజకీయాలు మంచిది కాదు' అని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో రెడ్ బుక్ పాలనకి వల్లభనేని వంశీ అక్రమ అరెస్ట్ ప్రత్యక్ష ఉదాహరణ. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు కేసు వెనక్కి తీసుకున్నాడు. అయినా అక్రమంగా వంశీని అరెస్ట్ చేయడమేంటి? వంశీ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం' అని పలువురు వైసీపీ నేతలు స్పష్టం చేశారు'వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైంది. వంశీ, దేవినేని అవినాష్, కొడాలి నాని చీడపురుగులు. కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగింది. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుంది. వంశీ, అతని అనుచరులు నా ఇంటి పైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను. నేను ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలి' అని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం డిమాండ్ చేశారు.వంశీపై కేసులు నమోదు చేసే క్రమంలో పోలీసులు ఆధారాలు క్రాస్ చెక్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వంశీపై ఫిర్యాదు చేసిన కిరణ్, సత్య వర్ధన్ కుల ధ్రువీకరణ పత్రాల కావాలంటూ విజయవాడ రూరల్ ఎమ్మార్వోకు విజయవాడ ఏసిపి దామోదర్ లేఖ రాశారు. వల్లభనేని వంశీతో పాటు మరికొందరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినందుకు ఫిర్యాదుదారుల కుల ధృవీకరణ పత్రం అవసరం ఏర్పడింది.కేసు విచారణ ముందుకు వెళ్లాలంటే ఫిర్యాదు దారుల కుల ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అంటున్నారు విజయవాడ సెంట్రల్ ఏసీపీ దామోదర్. ఏసీపీ లేఖతో రెవిన్యూ అధికారులను రామవరప్పాడులోని సత్యవర్ధన్ ఇంటికి వెళ్లారు. అక్కడ తాళాలు వేసి ఉన్నాయి. ఆయన ఫ్యామిలీ సభ్యులంతా అజ్ఞాతంలోకి వెళ్లారు. రామవరపాడులో ఇంట్లో ఎవరు అందుబాటులో లేనందున రెవెన్యూ అధికారులు వెనుదిరిగారు.వంశీతోపాటు మరికొందరిపై ఎస్టీ, ఎస్సీ కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే ఫిర్యాదుదారుల కమ్యూనిటీ నిర్ధారించాల్సి వుంది. ఇదిలావుండగా వారం రోజులుగా సత్య వర్ధన్‌ను విశాఖపట్నంలో బంధించారు వంశీ అనుచరులు. సత్యవర్ధన్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫ్యామిలీ సభ్యులు. వర్ధన్ మొబైల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా వైజాగ్‌లో ఉన్నట్లు గుర్తించారు. వంశీ అనుచరుల నుంచి సత్యవర్ధన్ ను కాపాడారు పోలీసులు.ఇదిలావుండగా పోలీసుల తీరుపై వంశీ లాయర్లు మండిపడ్డారు. గంటకు పైగా కృష్ణలంక పీఎస్ లో వల్లభనేని వంశీ ఉంచి విచారించారు పోలీసులు. ఆయన నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. మరి న్యాయమూర్తి ముందు ఇవాళ వంశీని హాజరుపరుస్తారా లేదా అనేది చూడాలి.

కేసు ఏంటీ..

రెండేళ్ల కిందట గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై దాడి జరిగింది. రాళ్లు, కర్రలతో కొందరు దాడికి తెగబడ్డారు. ఓ కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పార్టీ ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే.. అతన్ని బెదిరించి, కిడ్నాప్ చేసి.. దాడి చేసినట్టు వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. వంశీని విజయవాడ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు.

**పక్కాగా సెక్షన్లు...** వల్లభనేని వంశీపై కిడ్నాప్, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. 140 (1), 308, 351 (3), రెడ్ విత్ 3 (5) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ 71వ నిందితుడిగా ఉన్నారు. అయితే పోలీసులు గత నాలుగు గంటలుగా సత్యవర్ధన్ కిడ్నాప్ పైనే ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. కోర్టులో అఫడవిట్ ను విత్ డ్రా చేసుకోవడం వెనక ఆయనను బెదిరించారన్న ఆరోపణల నేపథ్యంలోనే ప్రశ్నిస్తున్నారు. పది లక్షల రూపాయల నగదును కూడా సత్యవర్ధన్ కు ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో వల్లభనేని వంశీతో పాటు మరో ఐదుగురిపైన కూడా కేసులు నమోదు చేశారు. వల్లభనేని వంశీపై పెట్టిన కేసులు నాన్ బెయిల్ బుల్ వి ఉండటంతో ఆయనకు బెయిల్ వచ్చే అవకాశాలు ఇప్పట్లో లేవని న్యాయనిపుణులు చెబుతున్నారు. విశాఖలో ఉన్న సత్యవర్ధన్ ను కూడా విజయవాడకు తీసుకు వచ్చి పటమట పోలీస్ స్టేషన్ లో విచారణ జరుపుతున్నారు. సత్యవర్ధన్ స్టేట్ మెంట్ ను కూడా రికార్డు చేస్తున్నారు. పకడ్బందీగా పోలీసులు ఈ కేసులో వల్లభనేని వంశీని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేశారో ఇప్పటి వరకూ తమకు చెప్పలేదని వంశీ సతీమణి తెలిపారు. పోలీసులు ఇప్పటి వరకూ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని భార్య పంకజ శ్రీ అన్నారు. అయితే విచారణ ముగిసిన తర్వాత వల్లభనేని వంశీని వైద్య పరీక్షలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టులో హాజరుపర్చనున్నారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా పోలీసులు 144 సెక్షన్ విధించారు.

# రోజాకు బిగిస్తున్న ఉచ్చు

తిరుపతి : ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో అగ్రభాగాన ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ టీడీపీ నేతల చెవుల్లో మారుమోగిపోతున్నాయి. దీంతో రోజా విషయంలో కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలోనే ఆర్కే రోజాను కూడా త్వరలో అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. నగరి ఎమ్మెల్యేగా ఉన్న ఆర్కే రోజా తర్వాత మంత్రిగా నాటి వైసీపీ హయాంలో బాధ్యతలను స్వీకరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 2019 నుంచి 2024 వరకూ ఆర్కే రోజా టీడీపీముఖ్య నేతలపై వ్యక్తిగత విమర్శలు చేశారు. ప్రధానంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ లపై ఆమె చేసిన వ్యాఖ్యలతో నాడే టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాటు ఆర్కే రోజా టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన లొసుగులను ఆసరాగా చేసుకుని ఆమెపై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆడుదాం ఆంధ్ర పేరిట గత ప్రభుత్వ హయంలో పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగినట్లు ఆర్కే రోజాపై టీడీపీ నేతలు సీఐడీకి ఫిర్యాదులు చేశారు. దీనిపై సీఐడీ విచారణ కూడా ప్రారంభించనట్లు తెలిసింది. ఎన్ని నిధులు వెచ్చించారు? ఎంత క్రీడాకారుల కోసం ఉపయోగించారన్న దానిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. మంత్రిపదవి వచ్చిన తర్వాత... ఆర్కే రోజా కూడా తొలుత టీడీపీలో ఉండి తర్వాత వైసీపీలోకి వచ్చిన వారే. వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆర్కే రోజా నగరి నియోజకవర్గం నుంచి 2014, 2019లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024లో జరిగిన ఎన్నికలలో మాత్రం ఓటమి పాలయ్యారు. వైసీపీ ఫైర్ బ్రాండ్ గా ముద్రపడిన రోజా తన పదునైన కామెంట్స్ తో టీడీపీ నేతలతో పాటు పవన్ కల్యాణ్ ను కూడా టార్గెట్ చేశారు. అయితే మంత్రివర్గంలో చోటు కోసమే రోజా నాడు చెలరేగి మాట్లాడారన్న వార్తలు కూడా వచ్చాయి. రోజా ఆశించినట్లుగానే కేబినెట్ లో జగన్ చోటు కల్పించారు. 2019లో గెలిచిన వెంటనే రోజాకు మంత్రి పదవి రాకపోవడంతో ఆమె ప్రమాణస్వీకార కార్యక్రమానికి కూడా హాజరు కాలేదు. అయితే మంత్రి వర్గ పునర్వ్యస్తీకరణలో భాగంగా జగన్ ఆమెకు అవకాశమిచ్చారు. క్రీడా, పర్యాటక, యువజన సర్వీసుల శాఖను అప్పగించడంతో ఆమె మరింత రెచ్చిపోయారు. దీంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు కూడా. తాజాగా వల్లభనేని వంశీ అరెస్ట్ కావడంతో ఇక రోజా మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి.

# నెక్ట్స్ కొడాలేనా?

విజయవాడ : వైసీపీ నేతలు వరసగా అరెస్ట్ అవుతున్నారు. తాజాగా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ తో మరో టాపిక్ ఏపీలో నడుస్తుంది. తర్వాత ఎవరు? తెలుగుదేశం పార్టీకి బలమైన ప్రాంతంగా ఉన్న కృష్ణా జిల్లాలో వల్లభనేని వంశీ పార్టీని ధిక్కరించి చంద్రబాబు కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడమే కాకుండా, లోకేష్ పై సయితం అనేక వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఇక వల్లభనేని వంశీపై రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు ఆయనను ఈ రోజు తెల్లవారుజామున పోలీసులు హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. మరోవైపు వల్లభనేని వంశీ అరెస్ట్ తర్వాత నెక్ట్స్ అరెస్ట్ ఆ వైసీపీ నేత వైపు అన్ని వేళ్లూ చూపుతున్నాయి.టీడీపీ టార్గెట్ లో కొడాలి నాని ప్రధానంగా ఉన్నారు. కొడాలి నానిని కూటమి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓడించింది. టీడీపీలో ఎదిగిన కొడాలి నాని తర్వాత వైసీపీలోకి మారిపోయారు. వల్లభనేని వంశీ తరహాలోనే చంద్రబాబు, లోకేష్ ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. దీంతో పాటు అమరావతి రైతులు యాత్రగా బయలుదేరి గుడివాడ కు వచ్చినప్పుడు అక్కడ జరిగిన అల్లర్లతో కూడా ఆయన టీడీపీ అధినాయకత్వానికి కంటగింపుగా తయారయ్యారు. బాలకృష్ణ నుంచి ఎవరినీ వదిలిపెట్టకుండా విమర్శలు చేసే కొడాలి నాని ఎన్నికల్లో ఓటమి నాటి నుంచి ఎక్కువ సమయం హైదరాబాద్ కే పరిమితమయ్యారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? కార్యకర్తలు, నేతల ఒత్తిడితో... గుడివాడకు అప్పుడప్పుడూ వచ్చిపోతున్నారు. ఆయనపై కూడా అనేక కేసులు నమోదయ్యాయి. ఆయన అనుచరులను అరెస్ట్ చేశారు. కొడాలి నాని ప్రధాన అనుచరులను ఇటీవల అరెస్ట్ చేయడంతో నాని అరెస్ట్ కూడా త్వరలోనే ఉంటుందని అందరూ భావించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో టీడీపీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వం తొలుత వల్లభనేని వంశీ, కొడాలి నానిలపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. వారిని అలా వదిలిపెడితే ఎలా ఊరుకుంటామని అధినాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కొడాలి నాని వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరుతో టీడీపీ నేతలు కూడా ఆగ్రహంగా ఉన్నారు.

కొడాలి నానిని కంట్రోల్ చేయాలని అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేతలు చెబుతూనే ఉన్నారు.ఇప్పుడు వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేయడంతో నెక్ట్స్ టార్గెట్ కొడాలి నాని అంటూ సోషల్ మీడియాలో హోరెత్తిపోతుంది. కొడాలి నాని కూడా ప్రస్తుతం హైదరాబాద్ లోనే ఉన్నారు. కొడాలి నానిని తొలిసారి ఓడించి ఊపుమీదున్న టీడీపీ నేతలు ఆయనను అరెస్ట్ చేసి తమ సత్తా ఏంటో చూపాలని భావిస్తున్నారు. వైసీపీ హయాంలో అనేక మంది కొడాలి నాని చేతిలో ఇబ్బదులు పడ్డారు. వారి చేత ఇప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఫిర్యాదులు అందిన వెంటనే కొడాలి నానిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంటారన్న వార్తలు వస్తున్నాయి. అయితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని టీడీపీ అగ్రనాయకత్వం చెబుతున్నా కొడాలి నానీ గెట్ రెడీ అంటున్నారు తెలుగు తమ్ముళ్లు.

# 3 పథకాలకు బడ్జెట్ లో కేటాయింపులు

విజయవాడ : ఈ నెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 28న పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు బడ్జెట్ కూర్పుపై ఫోకస్ పెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే కొత్త పథకాలు ప్రారంభించేలా ప్లాన్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయిఓవైపు ఆదాయం తగ్గింది. మరోవైపు సంక్షేమ పథకాల భారం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో.. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ.. బడ్జెట్ రూపకల్పన చేస్తున్నట్టు కూటమి నేతలు చెబుతున్నారు. తాజాగా బడ్జెట్ కూర్పుపై సీఎం చంద్రబాబు.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో సమీక్ష నిర్వహించారు. దీనికి సంబంధించిన 9 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి. 1.కూటమి ప్రభుత్వ ఏర్పడ్డాక.. తొలిసారి పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. అటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు.. సీఎం చంద్రబాబు ఈ బడ్జెట్‌పై ఫోకస్ పెట్టారు.సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను.. కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు..కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన ఇసుక విధానాన్ని అమలు చేసింది. దీంతో ఆదాయం తగ్గింది. ఈ నేపథ్యంలో నిధుల సమీకరణపై చంద్రబాబు దృష్టి పెట్టారు. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తోంది. ఇది కొంతమేర ఊరటనిస్తోంది. అయితే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక సాయం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరుతున్నారు.ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాఖల వారీగా మంత్రులతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ఇప్పటివరకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్ర, సాంఘీక సంక్షేమ శాఖమంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి ఫరూక్‌తో పయ్యావుల కేశవ్ సమావేశమయ్యారు.హంద్రినివా, వెలిగొండ, చింతలపూడి ఎత్తిపోతల వంశధారా, గాలేరు– నగరి తోపాటు.. ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని రామానాయుడు కోరారు.

సాంఘీక సంక్షేమ శాఖకు సంబంధించి గత బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించారు. ఈసారి మరికొంత పెంచాలని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి కోరారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు గత బడ్జెట్‌లో రూ.4100 కోట్లు కేటాయించారు. గిరిజన సంక్షేమానికి రూ.రూ.4500 కోట్లు కేటాయించారు. ఈసారి బడ్జెట్‌లో 10 శాతం మేర పెంచాలని మంత్రి సంధ్యారాణి కోరారు.గత ప్రభుత్వం భవిష్యత్తు ఆదాయాలను కూడా తాకట్టు పెట్టిందని.. ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని కూటమి నేతలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ. 2.94 లక్షల కోట్లతో నవంబర్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు రూ.3 లక్షల కోట్లు దాటే అవకాశం ఉందని తెలుస్తోంది.

# విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

ఎమ్మిగనూరు : పట్టణంలోని నరసింహారెడ్డి ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీటర్ రీడర్స్ కు విద్యుత్ రంగంలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి ఆ కార్మికులను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి,డివిజన్ అధ్యక్షులు కే.వీరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ విజయవాడలో ఫిబ్రవరి 20న జరగబోయే రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గోడ పత్రికలను ఎమ్మిగనూరు సిపిఐ కార్యాలయం ముందు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీటర్ రీడర్స్ ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ రంగంలో చాలీచాలని జీతాలతో పనిచేస్తూ, కాంట్రాక్టర్ల దోపిడీకి గురవుతున్నారన్నారు,విద్యుత్ రంగంలో వచ్చిన స్మాట్ మీటర్స్ విధానంతో రీడర్స్ రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు, మీటర్ రీడర్స్ కు విద్యుత్ రంగంలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు,మీటర్ రీడర్స్ సమస్యలపై దశలవారీగా ఆందోళన నిర్వహించడానికి ఫిబ్రవరి 20 న జరుగు మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డివిజన్ కార్యదర్శి వీరశేఖరు ఏఐటీయూసీ తాలూకా ప్రధాన కార్యదర్శి తిమ్మ గురుడు అధ్యక్షులు వీరేషు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజయేంద్ర ,మీటర్ రీడర్స్ నాయకులు కోసిగి సెక్షన్ భీమేష్, కనికె.చంద్రశేఖర్,ఉప్పర ఉరుకుందు,ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచార జోరు

కాకినాడ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల ప్రచార పర్వం మరింత వేగంగా సాగుతోంది.. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యక్తిగతంగా ప్రచారం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు రంగంలోకి దిగారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల నాయకత్వంలో కూటమి ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నాయకులు ఎవరికి వారు జోరుగా ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యక్ష ఎన్నికలు ఇదే మొదటిసారి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉభయగోదావరి జిల్లా నియోజకవర్గం నుంచి పేరాబత్తుల రాజశేఖర్‌ను బరిలో దింపింది కూటమి నాయకత్వం. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు నుంచి సభ్యత్వాల నమోదు వరకు ఎమ్మెల్యేలపై పూర్తి బాధ్యతలు పెట్టిన నాయకత్వం ఆ దిశగా పనిచేయకపోయిన వారికి అక్షింతలు వేసింది. పనితీరు ఆధారంగా మార్కులు వేస్తానని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతీ ఒక్క అంశాన్ని పరిశీలించడంతో వారంతా పరుగులు పెడుతున్నారు. మరింత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రచారం నుంచి ఓట్లు వేయించే బాధ్యత తీసుకొని కూటమి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సాయాశక్తులు కృషిచేస్తున్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల ప్రచార పర్వం మరింత వేగంగా సాగుతోంది.. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యక్తిగతంగా ప్రచారం చేస్తున్నారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తరపున ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు రంగంలోకి దిగారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల నాయకత్వంలో కూటమి ప్రజాప్రతినిధులు, ద్వితీయశ్రేణి నాయకులు ఎవరికి వారు జోరుగా ప్రచారం చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రత్యక్ష ఎన్నికలు ఇదే మొదటిసారి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉభయగోదావరి జిల్లా నియోజకవర్గం నుంచి పేరాబత్తుల రాజశేఖర్‌ను బరిలో దింపింది కూటమి నాయకత్వం. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు నుంచి సభ్యత్వాల నమోదు వరకు ఎమ్మెల్యేలపై పూర్తి బాధ్యతలు పెట్టిన నాయకత్వం ఆ దిశగా పనిచేయకపోయిన వారికి అక్షింతలు వేసింది. పనితీరు ఆధారంగా మార్కులు వేస్తానని చెప్పిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రతీ ఒక్క అంశాన్ని పరిశీలించడంతో వారంతా పరుగులు పెడుతున్నారు. మరింత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రచారం నుంచి ఓట్లు వేయించే బాధ్యత తీసుకొని కూటమి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సాయాశక్తులు కృషిచేస్తున్నారు.స్వతంత్ర్య అభ్యర్థిగా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు ప్రచారంలో జోరుగా ఉన్నారు. అందుకే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కూడా ప్రచార స్పీడు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాపకింద నీరులా హంగూ ఆర్భాటం లేకుండా చేసుకుపోతున్న సుందర్ కూటమి అభ్యర్థిని పరుగులు పెట్టించే పరిస్థితి కనిపిస్తోంది. సొంత మ్యానిఫెస్టో విడుదల చేయడం, విద్యాసంస్థల వద్ద సమావేశాలు నిర్వహించడం, గ్రాడ్యుయేట్లుతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా సుందర్ తటస్థులు మరింత దగ్గరవుతున్నారన్న సంకేతాలు వినిపించడంతో కూటమి నాయకత్వం అప్రమత్తమైంది. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలతో స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఎమ్మెల్యేలతో నిర్వహించడం తదితర అంశాలపై దృష్టి పెట్టిన కూటమి అభ్యర్థి ప్రచారాన్ని వేగవంతం చేశారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 11 నామినేషన్లు తిరస్కరణ గురయ్యాయి. 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. వామపక్షాల నుంచి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా జీవీ సుందర్, బండారు రామ్మోహన్‌రావు బరిలో ఉన్నారు. అందుకే జాగ్రత్త పడిన పేరాబత్తుల రాజశేఖర్ కూటమిలోని అందర్నీ కలుపుకొని ప్రచారంలో జోరు పెంచారు. స్వతంత్ర్య అభ్యర్థిగా మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ తనయుడు ప్రచారంలో జోరుగా ఉన్నారు. అందుకే కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కూడా ప్రచార స్పీడు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాపకింద నీరులా హంగూ ఆర్భాటం లేకుండా చేసుకుపోతున్న సుందర్ కూటమి అభ్యర్థిని పరుగులు పెట్టించే పరిస్థితి కనిపిస్తోంది. సొంత మ్యానిఫెస్టో విడుదల చేయడం, విద్యాసంస్థల వద్ద సమావేశాలు నిర్వహించడం, గ్రాడ్యుయేట్లుతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా సుందర్ తటస్థులు మరింత దగ్గరవుతున్నారన్న సంకేతాలు వినిపించడంతో కూటమి నాయకత్వం అప్రమత్తమైంది. ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలతో స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం, నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఎమ్మెల్యేలతో నిర్వహించడం తదితర అంశాలపై దృష్టి పెట్టిన కూటమి అభ్యర్థి ప్రచారాన్ని వేగవంతం చేశారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 54 మంది నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 11 నామినేషన్లు తిరస్కరణ గురయ్యాయి. 43 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. వామపక్షాల నుంచి డీవీ రాఘవులు, స్వతంత్ర అభ్యర్థిగా జీవీ సుందర్, బండారు రామ్మోహన్‌రావు బరిలో ఉన్నారు. అందుకే జాగ్రత్త పడిన పేరాబత్తుల రాజశేఖర్ కూటమిలోని అందర్నీ కలుపుకొని ప్రచారంలో జోరు పెంచారు.

# రిలాక్స్ మూడ్‌లో చంద్రన్న

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాక ముందు ఒకలా ఉంటారు. వచ్చిన తర్వాత మరొకలా వ్యవహరించేవారు. అయితే ఈసారి మాత్రం గత పత్నాలుగు ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కనిపించని మార్పు చంద్రబాబులో ఇప్పుడు కనిపిస్తుంది. గత పత్నాలుగేళ్లు చంద్రబాబు నిర్విరామంగా రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేసే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు. తనకుతానే రాష్ట్రానికి సీఈవోగా ప్రకటించుకున్నారు. ఆయన నాడు ఉంటే సీఎం ఆఫీసులో లేకుంటే జిల్లాల పర్యటనల్లో మరీ లేకపోతే పార్టీ కార్యాలయంలో... ఇలా గడిచేది ఆయన దినచర్య. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా 2014 నుంచి 2019 వరకూ దాదాపు అదే పంథాను కొనసాగించారు. కానీ ఈసారి మాత్రం ఆయనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. రిలాక్స్ మూడ్ లో కనిపిస్తున్నారు. అంటే గతంలో మాదిరిగా అధికారులపై హడావిడి చేయడం కనిపించడం లేదు. ఆకస్మిక తనిఖీలు లేవు.తనను 1995 నాటి ముఖ్యమంత్రిగా చూస్తారని చంద్రబాబు ఆ మధ్య చెప్పినప్పటికీ ఆ విధమైన పోకడలకు ఆయన పోవడం లేదు. ఎంత కష్టపడినా ఇంతేలా అనుకున్నారో? మరి మరో కారణమో తెలియదు కానీ నాటి చంద్రబాబులో ఉన్న ఫైర్ కనిపించడం లేదన్నది ఆయనను దగ్గర నుంచి గమనిస్తున్న నేతలు చెబుతున్నారు. నాడు సెక్రటేరియట్ లో ఎనిమిదన్నర గంటల వరకూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించేవారు. తర్వాత ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు వచ్చేవారు. అక్కడ నేతలతో దాదాపు రాత్రి పది గంటల వరకూ చర్చించే వారు. జైలు శిక్ష ఎన్నేళ్లు పడుతుందంటే? నేతలకూ దూరంగానే... కానీ ఇప్పుడు నేతలతో చర్చించడం పూర్తిగా మానేశారంటున్నారు. ఏదైనా ఎన్నికలుంటే తప్ప ఆ జిల్లా నేతలతోనూ పార్టీకి సంబంధించిన ముఖ్య నేతలతో సమావేశమవ్వడం లేదు. ఇక ప్రతి శనివారం పార్టీ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లాలనుకున్నా పని వత్తిడితో అన్ని సార్లూ అది సాధ్యం కావడం లేదు. కానీ వీలున్నప్పుడల్లా శనివారం మాత్రం పార్టీ ఆఫీసుకు వెళ్లి కార్యకర్తల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మరోవైపు ఆదివారం అయితే ఆయన చాలా రిలాక్స్ గా కనిపిస్తున్నారు. వీలయితే శని, ఆదివారాలు హైదరాబాద్ వెళ్లిపోతారు. మంత్రులకు కూడా ఆదివారాలు ఫ్యామిలీలతో గడపాలని చంద్రబాబు చెప్పడం చూసి ఆయనలో వచ్చిన మార్పుకు సీనియర్ నేతలు విస్తుపోతున్నారు. ఒకనాడు తాను నిద్రపోను.. మిమ్మల్ని నిద్రపోనివ్వననే నినాదం చంద్రబాబు అందిపుచ్చుకున్నారు.అలుపెరగకుండా పనిచేశారు. కానీ 2024 ఎన్నికల తర్వాత మాత్రం ఉదయం పదకొండు లేదా పన్నెండు గంటలకు సచివాలయానికి వస్తారు. తిరిగి ఆరు గంటలకు ఉండవల్లి లోని తన నివాసానికి చేరుకుంటున్నారు. లోకేష్ చేతికి రాజకీయంగా అందిరావడంతో పార్టీ విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. జిల్లాలో నేతల మధ్య విభేదాలనుకూడా లోకేష్ పరిష్కరిస్తుండటంతో చంద్రబాబుకు పెద్దగా రాజకీయంగా పనిలేకుండా పోయిందంటున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే ఆయన పరిమితమవుతూ తన ఆరోగ్యాన్ని మరింతగా కాపాడుకుంటున్నారని చెబుతున్నారు. మొత్తం మీద 1995 నాటి చంద్రబాబుకు 2025 నాటి చంద్రబాబుకు మధ్య ముప్పయి ఏళ్ల తేడా స్పష్టంగా కనిపిస్తుందన్నది పార్టీవర్గాల టాక్.

# కాంగ్రెస్ భవన్ లో ఘనంగా షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 15: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ పుట్టిన రోజు సందర్భంగా నిజామాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు, నూడ చైర్మన్ కేశ వేణు ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి టపాసులు పేల్చి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ భవన్ నందు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెడ్ క్రాస్ సొసైటీ కి రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారుగా నియమింపబడిన తర్వాత రాష్ట్రంలోని బిసి, ఎస్సి,ఎస్టీ ,మైనార్టీ ప్రజలకు అన్ని విధాలుగా సేవలు చేస్తున్నారని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు ప్రజలకు అందేవిధంగా షబ్బీర్ అలీ కృషి చేస్తున్నారని



ఆయన అన్నారు. ప్రజలకు మరెన్నో అభివృద్ధి ఫలాలు అందించాలి అంటే షబ్బీర్ అలీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని,ఆ దేవుడు ఆయనకు అన్ని విధాల ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటూ మరొక్కసాయి షబ్బీర్ అలీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న షబ్బీర్ అలీ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,పీసీసీ కార్యదర్శి రామ్ భూపాల్,జిల్లా నూడ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు లింగం,సీనియర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ మీసాల,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వికీ యాదవ్,కార్పొరేటర్లు అరుణ్, కుద్దుస్,నవీన్, చరణ్,నగర ఎస్సి సెల్ అధ్యక్షులు వినయ్,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష,మలైకా బేగం,మాజీ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం,దుర్గా ప్రసాద్,ప్రవీణ్ యాదవ్,వీరేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ ఆశయ సాధనలో బహుజనులు ముందుకు సాగాలి

## సతసేవలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు అర్పించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 15,(ప్రజా కలం)

సేవాలాల్ ఆశయ సాధనలో బహుజనులు ముందుకు సాగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం బంజారాల హక్కుల స్ఫూర్తి ప్రదాత సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా మైలార్దేవురుపల్లి డివిజన్ భవాని కాలనీ ప్రేమాపతిపేట్ పార్కులలో బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ లోని ఎర్రకుంట తండా లోని సతసేవలాల్ మహారాజ్ చిత్రపటానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమాజంలో బంజారాల జాతి చైతన్యం కోసం వారి యొక్క హక్కుల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి వారి అభివృద్ధికి బాటలు వేసినటువంటి మహానీయుడు సంత సేవాలాల్ మహారాజ్ ఈ దేశంలో బంజారాల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం ఎంతగానో తాపత్రయపడి వారికి ఒక గౌరవమైనటువంటి స్థానాన్ని కల్పించినటువంటి మహోన్నతమైన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ . సేవాలాల్ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక వర్గం యొక్క అభివృద్ధికి పాటుపడే విధంగా మెలగాలని వారి ఆశయ సాధనలో బహుజనులందరూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా బిడ్డలు స్థానికులు పాల్గొన్నారు.

# బాండ్ మొక్కజొన్న పేరు చెప్పి ఏజెన్సీలో పేద రైతులను మోసం చేస్తున్న దళారులు

**బహుళ జాతి మొక్కజొన్న విత్తన కంపెనీల పైన నిఘా ఉంచాలి..**

**మొక్కజొన్న రైతులకు నష్ట పరిహారంగా లక్ష యాభై వేలు చెల్లించాలి..**

**ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు.. కొర్స నర్సింహా మూర్తి**

**గవర్నర్ కి లేఖ రాస్తానని స్పష్టికరణ..**

**వ్యవసాయ అధికారుల పైన చర్యలు తీసుకోవాలి..**





హైదరాబాద్, ఫిబ్రవరి 15 (ప్రజా కలం ప్రతినిధి)

ఒప్పంద వ్యవసాయం పేరుతో విదేశీ విత్తన బహుళ జాతి కంపెనీలు ఏజెన్సీ రైతులను నట్టేట ముంచుతున్నాయని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాండ్ మొక్కజొన్న వ్యవసాయం అంటే కంపెనికి రైతులకు మధ్య జరిగే ఒప్పందం అన్నారు. కానీ రైతులకు కంపెనికి మధ్య దళారులు ఎందుకని నర్సింహా మూర్తి అన్నారు. శనివారం బర్లగూడెం, మొరుమూరు గ్రామపంచాయతీ లకు చెందిన రైతులు ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ని కలిసి తమ గోడు వెళ్ళబుచ్చినట్లు ఆయన మీడియా కు తెలిపారు. ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి మాట్లాడుతూ హై టెక్ మొక్కజొన్న విత్తనాలు రైతులకు ఇచ్చి హై టెక్ మోసం చేశారని అన్నారు. హై టెక్ మొక్కజొన్న విత్తనం 250 ఎకరాల్లో సాగు చేస్తే గింజలు ఎక్కలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎకరానికి నాలుగు నుండి ఐదు టన్నులు దిగుబడి వస్తుందని వెంకటాపురానికి చెందిన ఒక దళారీ విత్తనాలు ఇచ్చినట్లు రైతులు తెలుపుతున్నట్లు వివరించారు. కానీ క్షేత్ర స్థాయిలో ఒక్క టన్ను కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారని తెలిపారు. ఏజెన్సీ ని ఒక ప్రయోగ శాలాగా మార్చి విదేశీ నూతన వంగడాలను ఇక్కడ ప్రయోగం చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త వంగడాలను ఇక్కడ భూముల్లో ట్రైయల్ వేసి సక్సెస్ అయితే మళ్ళీ విదేశాలకి తీసుకుళు న్నారని పేర్కొన్నారు. అక్కడి దేశాల్లో ఈ విధంగా భూముల్లో ప్రయోగాలు చేయడం చట్ట విరుద్ధం అన్నారు. ఇండియా లో మారుమూల ప్రాంతాలను ఎంచుకొని విత్తన చట్టాలకు విరుద్ధంగా రైతుల చేత ప్రయోగాలు చేపించడం నేరం అన్నారు. అమాయక రైతులను ప్రతియేటా మొక్కజొన్న పేరుతో కోట్ల రూపాయలకు ముంచు తున్నారన్నారు. డీలర్స్ రైతుల దెగ్గర పట్టా జిరాక్స్ లు, ఆధార్, బ్యాంక్ అకౌంట్స్ తీసుకొని కంపెనీ ఇచ్చే కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ధ్వజం మెత్తారు.కమిషన్స్ కోసం విజయంతం గాని విత్తనాలను రైతులకు అంటగట్టి కోట్ల రూపాయలు దళారులు కూడగట్టు కోవడం పైన ఆయన మండిపడ్డారు. విజయవంతం అయిన విత్తనాలు ఇస్తే దళారులకు పెద్దమత్తం లో డబ్బులు రావని ఈ అఘాయిత్యానికి పాల్పడుతున్నట్లు తెలియజేసారు. ఫెయిల్ అయిన విత్తనాల ద్వారా వచ్చే కోట్ల రూపాయల కోసం ఈ దారుణాలకు ఒడిగడుతున్నట్టు వివరంచారు. రైతుల భూములను రైతులకే తెలియకుండా తీసుకొని వాళ్ళ భూముల్లో వాళ్లనే కూలీలను చేసి శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ అధికారులు చేతివాటం చూపెట్టబట్టే దళారులు మోసాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నకిలీ విత్తనాలు తెచ్చి రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేస్తూ ఉంటే వ్యవసాయ అధికారులు నిద్ర పోతున్నారా అని నిలదీశారు. వ్యవసాయ అధికారుల అలసత్వం కారణంగానే కొన్నేళు గా ఈ అక్రమ ఒప్పంద వ్యవసాయం జరుతొందని అన్నారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్, కమిషనర్ ఆపైన సెక్రెటరీ వీళ్లందరి పైన వ్యవసాయ మంత్రి వీళ్లంతా ఏమి చేస్తూ ఉన్నట్టని ప్రశ్నించారు. అధికారుల అలసత్వం కారణంగానే ఇలాంటి మోసాలకు అవకాశం ఏర్పడుతులోందని అన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు, నకిలీ ఎరువులు రైతులకు అంటగట్టి రైతుల ఆత్మ హత్యలకు కారకులు అవుతున్నారని అన్నారు. ఎద్దేడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు అని అన్నారు. వ్యవసాయ శాఖా అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దివాకర టి ఎస్ ని కోరినారు.

ఎకరానికి లక్ష యాభై వేల రూపాయలు నష్టపరిహారం, ఎకరానికి యాభై వేల రూపాయలు భూమి కౌలు కంపెనీ నుండి ఇప్పించాలని నర్సింహా మూర్తి డిమాండ్ చేశారు. నకిలీ విత్తన చట్టం 1966 ప్రకారం కంపెనీ పైన, దళారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ ని కోరినారు. ఎస్సి ఎస్టీ కమిషన్ కి, మానవ హక్కుల కమిషన్ కి, రాష్ట్ర గవర్నర్ కి త్వరలోనే లేఖ రాయనున్నట్లు నర్సింహా మూర్తి ప్రకటించారు. బర్లగూడెం, మొరుమూరు రైతులు పాల్గొన్నారు..






# గుమ్మడవెల్లి గ్రామంలో సంత్ సేవలల్ మహారాజ్ జయంతి వేడుకలు

**మాజీ సర్పంచ్,గౌర ప్రభాకర్**

**గ్రామ శాఖ అధ్యక్షులు ఏకుల మల్లేష్**

**బిజెపి బూత్ అధ్యక్షులు తాళ్ల విష్ణు గౌడ్**

కందుకూరు, ఫిబ్రవరి 16,(ప్రజా కలం)

బంజారా సమాజ దేవుడు శ్రీశ్రీశ్రీ సంత్ సేవలల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమం గుమ్మడవెల్లి గ్రామంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి బూత్ అధ్యక్షులు తాళ్ల విష్ణు గౌడ్, నాగటి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఏకుల మల్లేష్ గ్రామ సీనియర్ నాయకులు ఏ వెంకటేష్ గౌడ్, శ్రీశైలం కే యాదయ్య, ఎస్ మోతిలాల్, ఎస్ సురేష్,ఆర్ గణేష్,ఎస్ సంతు నాయక్, జాట్రోత్ రాజు, యు రమేష్,ఎస్ శ్రీకాంత్, ఎన్ బసవలింగం, ఘడియ శ్రీనివాస్ గౌడ్, ఏ తిరుపతయ్య, టి సత్తయ్య,గ్రామ పెద్దలు కే భద్రయ్య,పల్సర్ కృష్ణ ఎస్ నరేష్,పీఎస్సీ డైరెక్టర్ గౌర వెంకటేష్, మాజీ సర్పంచ్,గౌర ప్రభాకర్ గ్రామస్తులు తండా వాస్తవ్యులు సేవలల్ మహారాజ్ కి పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటే నాటలి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపు

బాలాపూర్, ఫిబ్రవరి 15, (ప్రజా కలం)




భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని,మహేశ్వరం నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కేసీఆర్ జన్మదిన సందర్భంగా ప్రతి ఒక్కరు నాయకులు కార్యకర్తలు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

# దివ్యంగులకు అండగా నిలుస్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 15,(ప్రజా కలం)



అంగవైకల్యం ఆటంకాలుగా భావిస్తూ నిరాశ నిస్పృహలతో కృంగిపోతున్న దివ్యంగులకు మనోదర్యం నింపుతూ వారి జీవితాల్లో చిగురాశలు పూయించే ప్రయత్నంలో భాగంగా తనవంతు కృషిగా బ్యాటరితో నడిచే మూడు చక్రాల వాహనాలను మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి అందజేశారు. దివ్యంగులు మాట్లాడుతూ మాకు విధి అన్యాయం చేసినాసరే దేవతలా మా పరిస్థితులను అర్థం చేసుకోని మాకు అండగా నిలుస్తున్న సబితమ్మ గారికి రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## అనాథ పిల్లలకు అండగా నిలిచినా యూత్ సభ్యులు

గజ్వేల్ నియోజకవర్గం: 15 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

అమ్మనాన్నలు మరణంతో ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారు. మేమున్నామని గజ్వేల్ నియోజకవర్గం లోని జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామ ఎస్సీ కాలనీ యువకులు



ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. జగదేవపూర్ మండలంలో ఇటిక్యాల గ్రామానికి చెందిన యేసు, సౌమ్య గత ఏడు నెలల క్రితం అప్పులు, ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఇద్దరు పిల్లలు శివన్స్, శ్రేయన్స్ అనాథలుగా మారారు. ప్రస్తుతం పెద్దనాన్న రాజు అనాథలు బాగోగులు చూసుకుంటున్నారు. శనివారం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ చిట్టి యూత్ సభ్యులు తలకొంత జమ చేసి రూ. 45 వేల ఆర్థిక సహాయం పిల్లలకు అందించారు. యువకుల మానవత్వానికి గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ అనాథ పిల్లలను ఆదుకోవడానికి మానవతా మూర్తులు ముందుకు రావాలని కోరారు. అనాథ పిల్లలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. కార్యక్రమంలో మల్లేశం, చంద్రయ్య, ప్రభాకర్, రమేష్, కుమార్, నర్సింగరావు, గణేష్, నర్సింలు, మల్లేశం, హేమంత్, కనకయ్య, భూమయ్య, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

కూకట్ పల్లి, ఫిబ్రవరి 15, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి నియోజక వర్గం వివేక్ నగర్ లో నివాసం ఉండే గైక్వాడ్ లక్ష్మణ్(55) లివర్ ఇన్ఫెక్షన్ వలన అత్తాపూర్ లోని జోయి హాస్పిటల్ లో చికిత్స చేయించుకోవడం జరిగింది.




అనంతరం కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేశారు. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1,25,000 రూపాయలు మంజూరు అవగా, ఆ చెక్కును గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో గైక్వాడ్ లక్ష్మణ్ కుహాకూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా గైక్వాడ్ లక్ష్మణ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి రమేష్ మరియు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, రమణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(143) నూతన కార్యవర్గం నియామకం

కూకట్ పల్లి, ఫిబ్రవరి 15, ప్రజా కలం ప్రతినిధి:

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(143) కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన



కార్యదర్శి ఆస్కాన్ని మారుతి సాగర్ లు ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోహీర్ నాగరాజు యాదవ్, కోశాధికారిగా సదా మహేష్ లను నియమిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ మారుతి సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ లు త్వరలో మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. జర్నలిస్టు సంక్షేమ కోసం గత పది సంవత్సరాలుగా టీయూడబ్ల్యూజే 143 ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. కూకట్ పల్లిలో అర్హులైన జర్నలిస్టులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందేలా, వారి సమస్యల పరిష్కారానికి యూనియన్ తరపున కృషి చేయాలని కోరారు.

## పటేల్ కుంట పార్క్ పనులను పరిశీలించిన కార్పొరేటర్



కూకట్ పల్లి, ఫిబ్రవరి 15, ప్రజా కలం ప్రతినిధి:

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో గల పటేల్ కుంట పార్క్ లో జరిగే అభివృద్ధి పనులను శనివారం పార్క్ లో నీటి వసతికి సంబంధించి బోర్ వేస్తున్న పనులను సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సభ్యులుతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వీలైనంత త్వరలో పనులను పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పడిగేశ్వరరావు, చెన్నారావు, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ జీవితం మహోన్నతం

## బంజారాల స్వచ్ఛమైన జీవితానికి మార్గదర్శి
## జాతి ఉన్నతికి కృషి చేసిన ఆయన వారి ఆరాధ్య దైవం
## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్:15 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శనీయమని, మహోన్నతమైనదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. శనివారం ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో బంజారాలు నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీ సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తుండగా, బంజారాల పాలిట దైవంగా నిలుస్తూ గొప్ప సంఘ సంస్కర్తగా పేరు తెచ్చుకున్నట్లు స్పష్టం చేశారు. జాతి ఉన్నతికి ఎనలేని కృషి చేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మూఢనమ్మకాలు, హింస, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బంజారాలను చైతన్యం చేసినట్లు గుర్తు చేశారు. స్వచ్ఛమైన జీవితం గడిపి ఆదర్శంగా నిలవాలని బంజారాలకు బోధించిన ఆయన స్ఫూర్తితో నేటి తరం యువత అదే బాటలో నడుస్తున్నట్లు చెప్పారు. అయితే బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశవ్యాప్త పర్యటన చేపట్టి వారి పాలిట దేవుడు,ఆరాధ్య దైవంగా నిలిచిన మహోన్నతుడు శ్రీ సంత్ సేవాలాల్ అని కొనియాడారు. కొండ ప్రాంతాలు, గ్రామాలకు దూరంగా,అడవుల్లో సమైక్య జీవనం గడిపే బంజారాల ప్రేమ, అనురాగం వారి సొంతమని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహా రెడ్డి, నేతలు జంగం రమేష్ గౌడ్, చెప్యాల రాజ శేఖర్ రెడ్డి, అజ్గర్, ప్రమోద్, అంజి , దప్పు గణేష్, లష్కర్ సత్తయ్య, మహేందర్, తిరుపతి, మోతిలాల్, మహేందర్, వసంతరావు, జయేందర్, జయరాం, శత్రు, రాజు, నరేందర్, రమేష్, కత్తర్ సింగ్, శ్రీను, కూరాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సీ కేర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

గజ్వేల్ నియోజకవర్గం:15 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో డి ఆర్.చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున




ఆక్సీ కేర్ ఆసుపత్రి గజ్వేల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో సుమారుగా 150 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఔషధములు ఉచితముగా పంపిణీ చేశారు. ఈ హాస్పిటల్ లో హెల్త్ ఇన్సూరెన్స్ లు గుర్తింపు గలవు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు డి ఆర్,జి ఏం,మోహన్, మార్కెటింగ్ శ్రవణ్, కార్తీక్, హాస్పిటల్స్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణాలకు విరాళం అందజేసిన మాల కులస్తులు..

గజ్వేల్: 15 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మహంకాళమ్మ, పెద్దమ్మ, నల్లపోచమ్మ దేవాలయాలను నిర్మాణం చేపడుతున్నారు. శనివారం ఆలయాల నిర్మాణానికి తమ వంతు సహాయంగా ప్రజ్ఞాపూర్ మాల కుల సంఘం తరుపున సంఘం అధ్యక్షులు పెర్క పరశురాములు రూ.5116 అందజేశారు. అదేవిదంగా సంఘ సభ్యులు తమ వంతు సహాయంగా రాయపోలు పరశురాములు రూ. 11,116, బత్తుల బాబు రూ. 5116, విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో తాడెం కనకయ్య, బత్తుల మహేందర్, కోడిమళ్ల మల్లేశం పాల్గొన్నారు.



## ముంబైలో ఘనంగా సద్గురు సంత్ సేవాలాల్ జయంతి



ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 15: బంజారా సేవ సంఘం, గోర్ సేన, గోర్ సిక్వాడి, గోర్ బంజారా సమాజ్ 11తండే వాసిల ఆధ్వర్యంలో సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ముంబైలోని కాన్జుర్ మార్గ్ లో ఘనంగా జరిగింది. ఈ ప్రాంతంలో మెహబూబ్ నగర్, వికారాబాద్ జిల్లాలకు చెందినవారు అధిక సంఖ్యలో ఉన్నారు. ఆరంభంలో లంబాడీ మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో నృత్యం చేస్తారు.

ఈ సభలో కార్మికనేత బాబా కదం, కౌన్సిలర్ సారిక తాయి, జీవన్ కాంబ్లే, తానజీ మోరే తదితర రాజకీయ నేతలు పార్టీల కతీతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి స్థానిక ఎమ్మెల్యే సునీల్ బావు రావుత్ మాట్లాడుతూ బంజారా సమాజం కోసం నిర్మించిన చిన్న స్థలంలోని షెడ్, చిన్న మందిరం ఈ రెండిటినీ రాబోయే రోజుల్లో మరింత విశాలంగా భవ్యదివ్యంగా నిర్మించి తీరుతానని బహిరంగంగా హామీచ్చారు. పోలీస్ అధికారి జగదీష్ రాథోడ్ తమ గోర్మాటి భాషలో సంత్ సేవాలాల్ చేసిన హేతుబద్ధ సేవాల్ని చక్కగా వివరించారు. కార్మిక నేత చౌవల్ రమేష్ తమ సమాజం మత్తు పానీయాల నుంచి దూరం ఉండాలని విజ్ఞప్తి చేశారు. సభకు వ్యాఖ్యాతగా రమేష్ రాథోడ్, శాంతిలాల్ బోర్డే చాకచక్యంగా వ్యవహరించారు.

ఈ ఉత్సవంలో బందు రత్నవత్, పి.లక్ష్మణ్, బి.చందర్, వి.బాబ్య, వి.చందర్, ఎం. బలరాం, ఎం.చందర్, వి.సునీల్, ఎం.హరిలాల్, ఎస్.గణేష్, పి.రాములు, ఎం.రాజు, పి.రాంసింగ్, ఎం.రత్న్య, పి.రమేష్, పి.రాజు, వి.శంకర్, ఎస్. సోమ్లా, నరపాక లక్ష్మణ్, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

## ఆపద మిత్ర' మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 15:

అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందిస్తుండగా, వంద మందితో కూడిన మొదటి బ్యాచ్ విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు మూడు విడతలుగా 'ఆపద మిత్ర' శిక్షణ అందిస్తున్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాలంటీర్లను అభినందించారు. ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఆపద మిత్ర పేరిట శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో విధులు నిర్వర్తించే ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్, బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లు నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల తరహాలో సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు.

ఈ సందర్భంగా వాలంటీర్లు తమ అనుభవాలను, నేర్చుకున్న అంశాల గురించి పంచుకున్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కష్టించే మనస్తత్వం...మీనాక్షి నటరాజన్ సొంతం

### - ఆమె నాయకత్వం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అదృష్టం - యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి

గజ్వేల్:15 ఫిబ్రవరి ( ప్రజా కలం ప్రతినిధి )

కష్టించే మనస్తత్వం కలిగిన మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్రానికి ఇన్చార్జిగా రావడం పార్టీ శ్రేణుల అదృష్టమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షా రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ కార్యకర్త స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగిన మీనాక్షి నటరాజన్ కార్యకర్తల కష్టానికి ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆమెతో కలిసి తాను పాదయాత్ర చేసినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతుండగా, అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన బాధ్యత తనతో పాటు పార్టీ కార్యకర్తలపై ఉందని చెప్పారు. అయితే రాహుల్ గాంధీ ఆదేశాలతో సీఎం రేవంత్ రెడ్డి పంట రుణమాఫీతో పాటు రైతు భరోసా, రూ 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణం, పేదలకు 200ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.



అలాగే రాష్ట్రంలో చేపట్టిన కుల గణనతో ప్రతిపక్ష పార్టీలు వణికి పోతుండగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడం సాహసోపేత నిర్ణయమని, అంతేకాకుండా వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడంతో పాటు ఏ వర్గానికి అన్యాయం జరగనివ్వమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషదాయకమని వివరించారు. ఈ కార్యక్రమంలో జంగం రమేష్ గౌడ్, అజ్గర్, దప్పు గణేష్, సమీర్, నరేష్, శ్రవణ్, ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా 'సేవాలాల్ జయంతి' వేడుకలు

## - భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించిన గిరిజనులు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 15 ప్రజా కలం ప్రతినిధి : గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలను శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ కమ్యూనిటీ ప్రాంగణంలో బంజారా నాయకులు భోగ్ భండార్ నిర్వహించారు. దీంతో పాటు మండలంలోని అన్ని తండాలలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయాల్లో పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. బంజారాల అభివృద్ధికి ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని సూచించారు. మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గిరిజన బాలికల జూనియర్ పాఠశాల వసతి గృహం, గిరిజన బాలుర హాస్టల్‌లో సేవాలాల్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు చందర్, లింబేష్, గోవింద్, నర్సింగ్, సర్దార్, లాల్ సింగ్, యువ నాయకులు గణేష్, సుభాష్, జీవన్, రాజేంద్రప్రసాద్, లక్ష్మణ్, బన్సీలాల్, గంగారం, దుప్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ ఎంపీపీ నక్క గంగాధర్



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 15 ప్రజా కలం ప్రతినిధి : ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి తరఫున శనివారం ఎల్లారెడ్డి పట్టణంలో మాజీ ఎంపీపీ, బిజెపి సీనియర్ నాయకులు నక్క గంగాధర్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగబోయే గ్రాడ్యుయేట్స్ ఎలక్షన్లో మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి అభ్యర్థి అంజిరెడ్డికి వేయాలని ఓటర్లను కోరారు. పట్టభద్రుల సమస్యలపై పోరాడి వారి సమస్యలను పరిష్కరించే వ్యక్తి అంజిరెడ్డి మాత్రమేనని అన్నారు.

# వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 15 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన నార్ల శంకర్ (40) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు.



ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఆయన కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన నార్ల శంకర్ గత 20 సంవత్సరాలుగా భార్యతో కలిసి హైదరాబాద్లో బ్రతుకుతున్నారు. గత నెలలో శంకర్ తల్లి బాలవ్వ చనిపోవడంతో సొంత గ్రామమైన లింగారెడ్డిపేటకు వారిరువురు వచ్చారు. కొన్నాళ్లుగా ఇక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలోనే శంకర్ భార్య పని నిమిత్తం హైదరాబాద్ వెళ్దామని చెప్పగా నీవు వెళ్ళు నేను తర్వాత వస్తానని చెప్పి, తను హైదరాబాద్ వెళ్లకుండా ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి పని చేయకుండా జులాయిగా తిరుగుతున్నాడు. ఈనెల 12వ తేదీన సాయంత్రం 6 గంటలకు శంకర్ తన భార్యకు ఫోన్ చేసి నువ్వు కూడా లింగారెడ్డిపేటకు రావాలని కోరాడు. నేను రానని తను ఇక్కడే పని చేసుకుంటానని నువ్వు కూడా హైదరాబాదు రావాలని ఆమె చెప్పింది. నువ్వు రాకపోతే గ్రామంలో పంచాయతీ పెడతానని ఆమెను బెదిరించాడు శంకర్. ఇందుకు స్పందించిన అతని భార్య నువ్వు హైదరాబాద్ రాకపోతే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇస్తానని బెదిరించింది. అప్పటి నుండి శంకర్ ఇంటి నుండి ఎటో వెళ్లిపోయాడు. అతని ఆచూకీ గురించి ఎక్కడ వెతికిన దొరకలేదు, శంకర్ భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్దమర్రి శ్రీ విష్ణు శివాలయంలో ప్రత్యేక పూజలు

శామీర్ పేట / ఫిబ్రవరి 15 ( ప్రజా కలం ప్రతినిధి ) :



శ్రీ విష్ణు శివాలయం వద్ద ఘనంగా అన్న ప్రసాదం వితరణ చేశారు. శనివారం మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి శ్రీ విష్ణు శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లా తుర్కల పల్లి గ్రామానికి చెందిన కారింగ్ శ్రీనివాస్ గౌడ్, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.





# మండలానికి నలుగురు కొత్త ఉపాధ్యాయుల రాక...

## - సోమవారం విధుల్లో చేరనున్న టీచర్లు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 15 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలానికి నలుగురు నూతన ఉపాధ్యాయులు వచ్చినట్లు మండల విద్యాధికారి ఏవీఎం వెంకటేశం తెలిపారు. 2008 డీఎస్సీ ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ లో భాగంగా మండలానికి నలుగురు నూతన ఉపాధ్యాయులను కేటాయించినట్లు ఆయన స్పష్టం చేశారు. వీరిలో కే ప్రవీణ్ ఎంపీయుపిఎస్ సాతెల్లి, కళ్యాణి ఎంపీపీ ఎస్ కట్టకింద తండా, భాగ్యలక్ష్మి ఎంపీపీఎస్ జంగమయ్యపల్లి, కే సత్తయ్య ఎంపీపీఎస్ వెల్లుట్ల పాఠశాలలో సోమవారం విధుల్లో చేరడం జరుగుతుందన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన కౌన్సిలింగ్లో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ఎల్లారెడ్డి మండల విద్యాధికారి ఏవిఎం వెంకటేశం ల చేతులమీదుగా నియామక పత్రాలు అందుకున్నారు.

# రక్తదానం చేసిన పాత్రికేయులు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 15 ప్రజా కలం ప్రతినిధి : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహా దారులు షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన









రక్తదాన శిబిరంలో తెలుగు జనశక్తి దినపత్రిక విలేకరులు పాల్గొని రక్తదానం చేశారు. తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు జనశక్తి దినపత్రిక ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ కోరన్ పల్లి శ్రీనివాస్, ఎల్లారెడ్డి మండల రిపోర్టర్ పర్కి నాగరాజు లు రక్తదానం చేశారు. వీరు రక్తదానం చేయడం ఇది 3వ సారి.

ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ బాలు, రక్తదాతల సమూహ నిర్వాహకుడు మహ్మద్ ఖలీల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు.

గజ్వేల్:15 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలోని అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో బంజారి లు నిర్వహించిన సేవాలాల్ 286 జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తుండగా, బంజారాల పాలిట దైవంగా నిలుస్తూ గొప్ప సంఘ సంస్కర్తగా పేరు తెచ్చుకున్నట్లు స్పష్టం చేశారు. జాతి ఉన్నతికి ఎనలేని కృషి చేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ మూఢనమ్మకాలు, హింస, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బంజారాలను చైతన్యం చేసినట్లు గుర్తు చేశారు. యువత సేవలాల్ స్ఫూర్తి, ప్రతి ఒక్కరు యువత పాటించాలని అన్నారు.




# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన వెల్లుట్ల సంతోష్ కుమార్



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 15 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన జక్కుల సంతోష్ కుమార్ శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంతోష్ కుమార్ కు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. సంతోష్ కుమార్ గతంలో పలు రాజకీయ పార్టీలలో కీలకంగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా, ఉద్యమ నేతగా కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చేవడుతున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజార్ ఖాద్రి, ఎల్లారెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు కిరణ్ తేజ, వెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యామ రాజయ్య, యామా సాయిలు, గాదె రాజయ్య, చీకుల రాములు, ఒట్లెం భూమయ్య, పండుగ వెంకట రాములు, ప్రకాష్, రమేష్, వెంకట్, కనుకుల బాలరాజు, గౌస్ పాల్గొన్నారు..

# మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి.



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 15.

ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ల పోరాటం చేసిన, మరోవైపు పద్మశ్రీ అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక పరివర్తకులు, మహాజననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను శుక్రవారం రాత్రి హైదరాబాద్ లకిడికపూల్ లోని సెంట్రల్ కోర్టు హోటల్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, పూల బొకే అందించి, శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం ఎంతో అదృష్టమన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు శాసనసభలో తీర్మానం చేసి ఆమోదించినందున తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు బందారం సంతోష్, జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి మల్లేశం, సలహాదారులు గజ్వేల్ రామచంద్రం, కోశాధికారి కొన్నింటి లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి కొన్నింటి రాజు, నాయకులు తాజా మాజీ సర్పంచ్ రామోల్ల స్వామి, వడ్డేపల్లి గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచ్ చిరంజీవి, పూర్ర నర్సింలు, నర్సింగరావు, రవి, స్వామి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ యాదగిరి, శ్రీను, నాగరాజు, రవి, సంతోష్ జర్నలిస్టులు శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొక్కలను నాటిన ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్:15 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

ఈనెల 17వ తేదీన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన పునస్కరించుకొని జోగినపల్లి సంతోష్ కుమార్ ఏర్పాటుచేసిన గ్రీన్ ఇండియా చాలెంజ్ వృక్షార్చన లో భాగంగా శనివారం గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున వృక్షాలను నాటిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో అగ్రగామి రాష్ట్రానికి నిలబెట్టారు. రాష్టంలో తెలంగాణ బిడ్డకు అభివృద్ధి సంక్షేమాన్ని నేరుగా అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు, కెసిఆర్ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, కెసిఆర్ కు 71 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేసీఆర్ కి భగవంతుడు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు ప్రసాదించాలని భగవంతునితో కోరుకున్నారు.గజ్వేల్ నియోజకవర్గం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున చెట్లను నాటడం జరుగుతుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ కెసిఆర్ జన్మదినం రోజున ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని 33 లక్షల ఎకరాలలో దట్టమైన అడవిగా మార్చి అడవులను ఆకుపచ్చగా మార్చిన ఘనత కేసిఆర్ కి అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1200 కు పైగా గ్రామపంచాయతీలలో హరితహారం అనే కార్యక్రమంలో రోడ్డు కిరువైపులా తో పాటు గ్రామాలలో మొక్కలు నాటడంతోపాటు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ ది అన్నారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 146 మున్సిపాలిటీలలో అర్బన్ పార్కులను ఏర్పాటు చేసి ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించిన ఘనత కేసీఆర్ ది అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏ మూలకెళ్లిన పచ్చని చెట్లు దర్శనమిస్తాయన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని హరిత ఆకుపచ్చ తెలంగాణ రాష్ట్రంగా మార్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారీగా సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయంటే దానికి కారణం కేసీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గ్లినరీ ఉందన్నారు. అంతేకాకుండా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు సాగునీరు అందించడానికి కాళేశ్వరం, కొండపోచమ్మ మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ బసవేశ్వరం లాంటి ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం చేసి మండుటెండల్లో సైతం రైతులకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అనేక ప్రాజెక్టుల ద్వారా గోదావరి జలాలను తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయాన్ని, భారతదేశంలోని అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ ది అన్నారు. అగ్రగామిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అబ్బులో ఊపిలోకి నెట్టుతుందని రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు. కనీసం రోడ్లమీద గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలలో నర్సరీలలో చెట్లు ఎండిపోతున్న కనీసం నీళ్లు పోయలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండడం సిగ్గుచేటని ఏదేవ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన రియల్ ఎస్టేట్ వ్యాపారం, కుప్పకూలిపోయిందన్నారు బిల్డర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు, చిరు వ్యాపారులు రోడ్డు మీద పడ్డారన్నారు ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు, రైతులు పెట్టుబడి సహాయం అందక, రైతు రుణమాఫీ కాక ఉక్కిరిబిక్కిరవుతున్నారు, తెలంగాణ రాష్ట్ర రాబడి నెలకు 2000 కోట్లపైగా రాష్ట్ర ఖజానా తగ్గిందన్నారు.దానికి కారణం అసమర్థ రేవంత్ రెడ్డి పరిపాలనని తెలిపారు తెలంగాణ రాష్ట్రం రోజురోజుకు ఆర్థికంగా దిగజారుతూ ఆర్థికంగా కుదిలైందని ఒంటరి ప్రతాపరెడ్డి తెలిపారు . గతంలోని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఉందని తెలిపారు . తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ షార్టేజ్ నీళ్ల షార్ట్ జ్, మిషన్ భగీరథ ద్వారా ప్రజల వచ్చే నల్ల నీటిలో కూడా కోతలు నిర్మించిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి అసమర్థ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన ప్రజలు విసిగిపోయారని మళ్ళీ కేసీఆర్ ఏ రావాలని కెసిఆర్ ఏ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కెసిఆర్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు.కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి తన ప్రాణాన్ని పులి నోట్లో పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో బతుకులు బాగు చేసి రాష్ట్ర ప్రజలకు నేరుగా అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు అందించి తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా భారతదేశంలో నిలిపితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా అవినీతి చేసర్తా అసత్యాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంపదను దోచుకుంటూ పాలన చేతకాక పాలనను గాడికి వదిలేసి కమిషన్ల కోసం కొట్టి పడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను హామీలను తుంగలో తొక్కి తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అని తెలిపారు. ఏదైనా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకే పథకాలు ఇస్తా మనడం చాలా దారుణం అన్నారు ఇలాంటి నీచ ప్రభుత్వం భారతదేశంలో ఎక్కడ లేదన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాధసు శ్రీనివాస్, వైస్ ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీర, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్రం, ఎల్లయ్య హజ్ కమిటీ మాజీ మెంబర్ జాఫర్, వర్గల్ మాజీ ఎంపీపీ లతా రమేష్ గౌడ్, ఖాన్, మాజీ కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, అత్తిల్లి శ్రీనివాస్, మార్కంటి కనకయ్య, గుంటుకు రాజు, శ్యామల మల్లేశం, , బొగ్గుల చందు, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ ఉమర్, నాయకులు పాల రమేష్ గౌడ్ అహ్మద్, కరీం, తదితరులున్నారు




# యువతలో మానసిక ఆరోగ్యం మరియు శ్రేయస్సుపై జాతీయ సమావేశం

## సమావేశంలో మాట్లాడుతున్న ఐసి ఎస్ ఎస్ ఆర్ దక్షిణ ప్రాంత డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 15,(ప్రజా కలం ప్రతినిధి)

పోచంపల్లి మండలం దేశ్‌ముఖ్ విజ్ఞాన్ హిల్స్‌లోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ(హైదరాబాద్)లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మెనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్వంలో ఇండియన్ కౌన్సిల్ అఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐసీఎస్ఎస్ఆర్) సహకారంతో శనివారం “యువతలో మానసిక ఆరోగ్యం మరియు శ్రేయస్సు” అంశం మీద వికసిత్ భారత్‌ఏ2047 లక్ష్యంలో భాగంగా జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఐసీఎస్ఎస్ఆర్ దక్షిణ ప్రాంత డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సోషల్ సైన్సెస్ & రీసెర్చ్ అంశాలే లక్ష్యంగా ఐసీఎస్ఎస్ఆర్ పనిచేస్తోందని అన్నారు. ఎన్నో పరిశోధనాత్మక ప్రాజెక్టులకు ఇది ఆర్థికంగా తోడ్పాటునిస్తోందని చెప్పారు. ప్రస్తుతం విద్యాసంస్థలు కేవలం కంటెంట్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇన్‌స్టిట్యూట్‌లుగానే ఉన్నాయని.. ఇలా కాకుండా కంటెంట్ జనరేటర్‌లుగా విద్యాసంస్థలు మారాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ప్రొఫెసర్ పద్మజ(హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ సైకాలజీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్) జాతీయ స్థాయి సమావేశంలో మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్యం, మానసిక సంక్షేమం యెక్క ఆవశ్యకత మరియు ప్రాధాన్యతను నేటి యువత గుర్తించాలని సూచించారు.సమావేశంలో యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ.. సమాజానికి దోహదపడే అంశం మీద నిర్వహిస్తోన్న ఇటువంటి జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌కు నిధులు సమకూర్చినందుకు ఐసీఎస్ఎస్ఆర్ కృతజ్ఞతలు తెలిపారు. కాన్ఫరెన్స్‌లో వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధ్యాయులు, పరిశోధక విద్యార్థులు సుమారు 150 మంది పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ కల్పన కోనేరు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ సరిత సత్పతి, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ సురేశ్ చంద్ర, డిపార్ట్‌మెంట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ సునీల్, ప్రొఫెసర్లు డాక్టర్ సయ్యద్, డాక్టర్ అమీనా, డాక్టర్ లాల్ ఒకామా పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని

# జయప్రదం చేయండి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు పగడాల శివ




భూదాన్ పోచంపల్లి
ఫిబ్రవరి 15,(ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులు భాగంగా ఫిబ్రవరి 20న 6 గ్యారంటీల అమలు చెయ్యాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ భూధాన్ పోచంపల్లి లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పోచంపల్లి మండల నాయకులు పగడాల శివ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ 420 వాగ్దానాలు చేసి 14 నెలలు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పరిష్కారం కాలేదని వారన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీ పరిష్కరించిన చరిత్ర రేవంత్ రెడ్డీ ప్రభుత్వానికి లేదని వారు అన్నారు. అధికారంలో రావడం కోసం ఎన్నికల సమయంలో అధికారంలోకొస్తే 100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఇప్పటివరకు సర్వేల పేరుతో గ్రామసభల పేరుతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బోగస్ ప్రకటనలు చేస్తున్నారు తప్ప నిజంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వడం లేదని వారు అన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇస్తామని ఇంతవరకూ 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని పోడు భూములకు హక్కు పత్రాలు గిరిజనులకు చట్టబద్ధ హక్కులు ఇవ్వాలని వారన్నారు. మహాలక్ష్మి పథకం,కౌలు రైతుల పథకం, గృహ జ్యోతి పథకం,విద్య భరోసా కార్డు, పెన్షన్,ఉద్యోగ అవకాశాలు,ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఒక్కటి కూడా అమలు చేయడం లేదని వారు అన్నారు. 6 గ్యారంటీ లతోపాటు ఏడో గ్యారెంటీ ప్రజాసామిక హక్కు అని చెప్పి ప్రశ్నిస్తున్న ఎంతోమంది మేధావులని విప్లవకారులను పి.డి యాక్ట్,ఉపా కేసుల పేరుతో నిర్బంధిస్తున్నారని ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యమై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు పోతగల నరసింహ, పగిడిమర్రిప్రవీణ్,రంజిత్ ,రవికుమార్ లాలు, వినయ్ ,రాజేష్ ,ప్రసాద్, హరి వర్ధన్, ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీనోమ్ వ్యాలీ మెయిన్ రోడ్ నుంచి పరిశ్రమల్లోకి వెల్లేందుకు ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ గౌతమ్

శామీర్ పేట, ఫిబ్రవరి 15 ( ప్రజా కలం ప్రతినిధి ) :

జీనో వ్యాలీ మెయిన్ రోడ్డు నుంచి బయోటెక్ హబ్ కు రాకపోకలు సాగించేందుకు దూరం తగ్గించడానికి ప్రజయ్ వాటర్ ఫ్రంట్ వెంచర్ మీదుగా నూతన రోడ్డు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు. శనివారం శామీర్ పేట మండలం తుర్కపల్లి పరిధిలోని జీనోమ్ వ్యాలీ మెయిన్ రోడ్డు నుంచి మురహారి పల్లి పరిధిలోని ప్రజయ్ వాటర్ ఫ్రంట్ మీదుగా నూతన రోడ్డు ఏర్పాటు చేయడానికి స్థలాన్ని జిల్లా కలెక్టర్ గౌతం అధికారులతో కలిసి పరిశీలించారు.



బయోటెక్ హబ్ కు దూరభారాన్ని తగ్గించేందుకై ప్రజయ్ వాటర్ ఫ్రంట్ వెంచర్ మీదుగా స్థలాన్ని సేకరించి రోడ్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ (టిఎస్ఐఐసి) వారు, పరిశ్రమల యజమానులు జిల్లా కలెక్టర్ గౌతమ్ ను కోరారు. ఆగస్త్య ఆగ్రో కంపెనీ నుంచి ప్రజయ్ వాటర్ ఫ్రంట్ వెంచర్ మీదుగా జీనోమ్ వ్యాలీ బయోటెక్ పరిశ్రమల్లోకి కొత్తగా రోడ్డు కనెక్టివిటి చేసి దూరభారాన్ని తగ్గించాలని టిఎస్ఐఐసి వారు కలెక్టర్ ను కోరారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ బయోటెక్ పరిశ్రమల్లోకి వెల్లేందుకై కొత్తగా ఏర్పాటు చేయనున్న రోడ్డు కోసం సేకరించే స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. అలాగే ఆ రోడ్డు కోసం మురహారిపల్లి గ్రామస్తుల అభిప్రాయాలను సైతం కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి

శామీర్ పేట / ఫిబ్రవరి 15 ( ప్రజా కలం ప్రతినిధి ):

శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నూతనంగా నియమితులైన ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ కు చెందిన ఆర్టీఏ సభ్యుడు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి ఆ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశాడు. ఇందులో భాగంగా ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ, ధర్మకర్తలు మురళి గౌడ్, సంజీవరెడ్డి, జగదీష్ గౌడ్, హరికృష్ణ లు జైపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ధర్మారెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యకదర్శి ప్రవీణ్, మున్సిపల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు వజ్జల శశాంత్, కట్ట శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ బిక్షం గౌడ్ సేవలు మరువలేనివి

తుర్కపల్లి, ఫిబ్రవరి 15(ప్రజా కలం ప్రతినిధి)

ధర్మ బిక్షం గౌడ్ చేసిన సేవలు మరువలేనివని ఆయన స్ఫూర్తి ప్రతి ఒక్క వ్యక్తి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని కేజీ కేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ లింగయ్య



గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా దత్తాయిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు కొండం నాగరాజు గౌడు మాట్లాడుతూ ప్రభుత్వం తడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా గౌడ్ అన్నలకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో గౌడ కమ్యూనిటీ భవనాన్ని ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామంలో గౌడ సంఘం పేరును ఐదు ఎకరాల భూమిని కేటాయించి తాటి ,ఈత వనాలను ఏర్పాటు చేయాలని అన్నారు. తాడిచెట్టు పై నుండి క్రిందపడి చనిపోతున్న గౌడ్ అన్న కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా, గాయాలైన వారికి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అన్నారు. గౌడన్నాళ్ళకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి కాటమయ్య రక్షణ కవచం పేరుతో ఇస్తున్నటువంటి సేఫ్టీ మోకులకు కంఠమహేశ్వర స్వామి రక్షణ కవచమని నామకరణం చేసి ప్రతి గౌడన్నకి చేయాలని అన్నారు? ఈ కార్యక్రమంలో పాముల కృష్ణ గౌడ్, ఎరుకలి స్వామి గౌడ్, పల్లె నరేష్ గౌడ్ కొండం బాలయ్య గౌడ్ పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

తుర్కపల్లి, ఫిబ్రవరి 15(ప్రజా కలం ప్రతినిధి)

బిజెపి బలపరిచిన ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ అభ్యర్థి పులి



సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ మండల కన్వీనర్ కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని కస్తూరిబా పాఠశాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. టీచర్స్ ఓటర్లతో కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బానోతు నరేందర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కబడ్డీ పోటీలకు ఎంపిక

తుర్కపల్లి, ఫిబ్రవరి 15(ప్రజా కలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జిల్లా సెలక్షన్




ను శనివారం నిర్వహించారు. తెలంగాణ మోడల్ స్కూల్, కాలేజ్ విద్యార్థులు వెయ్యముల అంజలి, ఆకుల పూజ, దాసారం రాధిక, గుండెబోయిన భార్గవి, గౌరబోయిన ప్రవల్లిక లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి తెలిపారు .యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు కెప్టెన్గా ఎయ్యాముల అంజలి నియమించినట్లు తెలిపారు .వీరు ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే 34వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

### ఏ.ఈ. వెంకటనారాయణ

శామీర్ పేట / ఫిబ్రవరి 15 ( ప్రజా కలం ప్రతినిధి ) :

పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అలియాబాద్ విద్యుత్ ఏ ఈ వెంకటనారాయణ ఓ ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. ఆదివారం శామీర్ పేట మండలం అలియాబాద్ సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ఈ మరమత్తుల కారణంగ 33 కెవి బి ఈ వ్యాక్సినేషన్, 11 కెవి హెచ్బిఎల్ పీడర్, లెవెన్ కె.వి ఆల్ఫా మేడ్ ఫీడర్, 33 కెవిఎస్బిఎల్, 33 కెవి సూర్యవంశం, 33 కెవి పోకర్ణ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చెప్పారు. ఈ విషయం విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.



# ఫ్యాషన్ షోలు వద్దు ఫండ్ కావాలి

## :నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ చురకలు

## కంటోన్మెంట్ కు రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని ఆరోపణ



**కంటోన్మెంట్ :ఫిబ్రవరి 15 ప్రజాకలం ప్రతినిధి**

కంటోన్మెంట్ నియోజకవర్గం పై రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమా ఓలకపోస్తుందా? అభివృద్ధికి కావల్సిన నిధులు ఇవ్వడం లేదా? బోర్డుకు రావాల్సిన ఇవ్వడం లేదా? ఇటువంటి ప్రశ్నలకు అవును అనే సమాధానం వినిపిస్తుంది. బోర్డు నామినేటెట్ సభ్యుడు నిధులు ఇవ్వండి అంటే ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించించారు. పనులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆయన ద్వాజమెత్తారు. మహేంద్ర హిల్స్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసి సమావేశంలో పలు విషయాల్లో ప్రభుత్వం నుంచి సహాయం అందటం లేదన్నారు. మరోవైపు కంటోన్మెంట్ బోర్డు కు రావాల్సిన నిధుల కోసం కోర్టు మెట్లెక్కితే తప్పా నిధులు విడుదల చేయని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

120 కోట్ల టీ పీ టీ చార్జీలు

న్యాయంగా కంటోన్మెంట్ బోర్డు కు రావాల్సిన టీపీటీ ఛార్జ్ లపై కోర్టుకు వెళ్లితే తీర్పును వెల్లదించినదన్నారు.

కంటోన్మెంట్ బోర్డు కు సుమారు 120 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని కోర్టు ఆదేశించిందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు ఫ్యాషన్ షోలు మానుకుని పనులు చేయండని చురకలు పెట్టారు.కొంతమంది రోడ్డుమీద ఫ్యాషన్ షోలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని, ఫ్యాషన్ షోలు చేసినంత మాత్రాన నిధులు రావని గుర్తు చేశారు.ప్రజా సమస్యల పై చిత్త శుద్ధి ఉండి, నిధులు తీసుకువచ్చే సత్తా ఉండాలని ఏద్దేవా చేశారు.

ఎమ్మెల్యే తీరు పై మడిపడిన రామకృష్ణ

కంటోన్మెంట్ ఎమ్మెల్యే కొబ్బరి కాయలు కొడుతున్నారని మాట్లాడడం సారికదాని రామకృష్ణ సూచించారు. కొబ్బరి కాయలు కొట్టడానికి గల కారణాలు వెల్లడించారు. బిజెపి సాధించిన డబ్బులతో మేం కొబ్బరికాయలు కొడుతున్నాం, పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు. రోజూ రెండు కొబ్బరికాయలు కొడతాం, అభివృద్ధి చేస్తాం, అది బిజెపి కమిట్మెంట్ అని అన్నారు.

ఎమ్మెల్యేగా మీరు ఎన్ని నిధులు తీసుకువచ్చారని అని ప్రశ్నించారు. ఏం పోరాటం చేశారు? మీకున్న కమిట్మెంట్ ఏంటో ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సున్నా,మీరొక గుండు సున్నా అని ఏద్దేవా చేశారు.మీరు మా మాట్లాడేముందు ప్రజలకు మీరేం అభివృద్ధి చేశారో చెప్పి అవగాహనతో మాట్లాడాలని హితవు పలికారు.ఎమ్మెల్యేకి ప్రత్యేక శిక్షణ తీసుకోవాలని గతం లో సూచించాం, ఇప్పుడు మళ్ళీ చెప్పున్నామన్నారు.మీరు స్పీకర్ ముందు శిక్షణ తీసుకుండి ఆ తర్వాత అవగాహనతో మాట్లాడాలని సూచించారు.

కేంద్రం ఇచ్చే నిధులకు డిఫెన్స్ నుండి వచ్చే నిధులకు తేడా తెలియని ఎమ్మెల్యే అవాకులు చెవాకులు పేల్చడమనేది హాస్యాస్పదంగా ఉందన్నారు. కంటోన్మెంట్ లో బిజెపి అభివృద్ధి పనులు చేస్తుంటే మీరు తట్టుకోలేక పోతున్నారని ఆరోపించారు. కావాలంటే నిధులు తీసుకురావడం పై దృష్టి పెట్టి అభివృద్ధి చేయడంలో మాతో పోటీ పడాలని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ విజయానంద్, కో కన్వీనర్ సతీష్, సీనియర్ నాయకుడు టోపీ శంకర్, ప్రశాంత్, అశోక్, వీరవర్ధన్, విజయ్, శంకర్, అజయ్ గౌడ్, మహిళా నాయకురాలు వైశాలిని, వార్డ్ అధ్యక్షులు సంతోష్, అరుణ్, పవన్, ప్రవీణ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన పేద, బలహీనవర్గలైన మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ, ఇళ్లులు వెంటనే ఇవ్వాలి: ఏఐటీయూసీ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అర్హులైన పేద, బలహీనవర్గాలైన మున్సిపల్ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలనీ శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం.డీ షాబీర్ అలీకి వినతిపత్రంతో పాటు అర్హులైన మున్సిపల్ కార్మికుల లిస్టు అందజేశారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎర్ర జెండా పేద, బలహీన వర్గాల వైపు ఉంటుందని కనుక ఏ ప్రభుత్వం అధికారంలో వున్న పేదలకు అన్యాయం చేస్తే ముందుగా ఉండేది ఎర్ర జెండే అని గుర్తు చేశారు. గతంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లుల లిస్టులో అనేక అవకతవకలు వున్నాయని, పేదలకు కాకుండా పెద్ద భవనాలు వున్నా వారికే లిస్టులో పేరు వచ్చిందని స్థానికులు ఆరోపించారు. డబుల్ బెడ్రురూమ్లో అనేక అవకతవకాలు జరిగాయని పేద ప్రజల అపోహలు తొలగించి వెంటనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిజాంపేట్ మున్సిపల్లో ఒక గ్రూప్ లీడరును మార్చడం వల్ల అ గ్రూపులో పనిచేసే కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదు, వారికీ వెంటనే జీతాలు వచ్చే విధంగా కమిషనర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు గండికోటే అనుమతిలేని అక్రమ భవనాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని గతంలో పాలకవర్గానికి బయపడి కొంత వెనకడుగు వేసిన ఇప్పుడూ అధికారులకు పూర్తి అధికారం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. వెంటనే అట్టి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, ఒక మంచి పనికి భారత కమ్యూనిస్ట్ పార్టీ బాచుపల్లి మండల పక్షాన పూర్తి మద్దతు ఇస్తాము అని లేని పక్షంలో పెద్ద ఎత్తున అర్హులైన పేద, బలహీన వర్గాలను సమీకరించి పోరాటం నిర్వహిస్తామని హేచ్చరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ ప్రెస్ క్లబ్ నూతన కమిటి ఎన్నిక

### - గౌరవ అధ్యక్షులుగా రమేష్, అధ్యక్షునిగా పెద్దిటి దామోదర్ రెడ్డి,





గౌరవ అధ్యక్షులుగా,అధ్యక్షులుగా ఎన్నికైన రమేష్,దామోదర్ రెడ్డి

వలిగొండ ఫిబ్రవరి 15 ప్రజాకలం:వలిగొండ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా పెద్దిటి దామోదర్ రెడ్డి( నమస్తే తెలంగాణ)ని ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన వలిగొండ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో గౌరవ అధ్యక్షునిగా శివనాధుల రమేష్(సాక్షి),ఉపాధ్యక్షులుగా ఎమ్మె బాలరాజు(వార్త), గన్నెబోయిన నరసింహ (ప్రజాదర్బార్),ప్రధాన కార్యదర్శిగా డోగిపర్తి సంతోష్ (సూర్య వెలుగు),కోశాధికారిగా రాపోలు పవన్ కుమార్ (వాస్తవం),సహాయ కార్యదర్శిగా కట్ట శ్రీనివాసరావు (దిశ),సలహాదారులుగా గోద అచ్చయ్య,(నేటివాస్తవాలు) ఆలకుంట్ల కృష్ణ (వార్త వేదిక),లను ఏకగీవ్రంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన పెద్దిటి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని,తనను ఎంతో నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న జర్నలిస్టు మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు కదిరేణి సురేష్ (ప్రజాకలం), దేశిరెడ్డి వెంకట్ రెడ్డి (నవ తెలంగాణ రూరల్),ఎల్లంకి రాజు,(పిడిఆర్ న్యూస్),ఎర్ర శ్రీకాంత్,(విజయక్రాంతి),పల్లెర్ల సుధాకర్,(పోలీస్ నిఘా) సుక్క గణేష్ (ప్రజాజ్యోతి),వడ్డేమాన్ సురేష్ (న్యూస్ ఇండియా),తదితరులు పాల్గొన్నారు.

## మాలలు ఉన్న మెరుగైన కులాల గ్రూపు లో మేం ఉండం

### -మాకు న్యాయం జరిగేలా చూడాలని మంద కృష్ణ మాదిగని కలిసిన మాల దాసరి సామాజిక వర్గం...

హైదరాబాద్ ఫిబ్రవరి 15 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ లో మాల దాసరి సంక్షేమ సంఘం ప్రతినిధులు రెండ్ల సోమయ్య నేతత్వంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ని గౌరవపూర్వకంగా కలవడం జరిగింది.గ్రూప్ -3 లో మాలలతో కలిసి ఉంచడం వల్ల తమ కులానికి అన్యాయం జరిగే ప్రమాదం ఉందని, తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ మందకృష్ణ మాదిగ కి లేఖను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాల దాసరి కులానికి న్యాయం జరగడం కోసం తన వంతు పాత్ర పోషిస్తానని,వారికి అండగా ఉంటానని మందకృష్ణ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో హొలియదాసరి సంఘం నేత టంటం జహంగీర్, మాల దాసరి సంక్షేమ సంఘం ప్రతినిధులు అయిలయ్య, సమ్మయ్య,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

మల్కాజిగిరి,ఫిబ్రవరి15 (ప్రజా కలం ప్రతినిధి)

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్బంగా నాచారం డివిజన్ పరిధిలో గిరిజన మోర్చ డివిజన్ అధ్యక్షుడు నేనావత్ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ దైవ భక్తితో, ధర్మ మార్గంలో బంజారాలను నడిపించిన మహానుభావుడు అని కొనియాడారు. ధర్మం, నైతికత,సమానత్వాన్ని బోధించిన గొప్ప తత్వవేత్త,బంజారాల హక్కుల కోసం పోరాడిన యోధుడు, ప్రజలను హింసా మార్గం నుండి అహింసా మార్గంలోకి నడిపిన శాంతి మూర్తి అని సంత్ సేవాలాల్ గురించి తెలుసుకోవాల్సింది చాలా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రమౌళి, డివిజన్ అధ్యక్షుడు నవీన్ కుమార్,మల్క ప్రకాష్,రాజి రెడ్డి,శ్రీధర్ రెడ్డి,గందమల్ల గోపి,మోహన్ రెడ్డి,అభిషేక్ గౌడ్,కాటిపల్లి రవీందర్ రెడ్డి, బాలకృష్ణ నాయి,శ్రీనివాస్ యాదవ్,నవీన్ చింటూ, బాలకృష్ణ,నవీన్,రవి కాంత్, ఆర్ఎస్ఎస్ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

మల్కాజిగిరి,ఫిబ్రవరి15,(ప్రజా కలం ప్రతినిధి) గౌతమ్ నగర్ న్యూ మీర్జాలుగూడ దర్గా సమీపంలో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సర్కిల్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి,బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### గ్రీన్ ఇండియా చాలెంజ్ వృక్షార్చన కార్యక్రమంలో మేము సైతం

### 17న కేసీఆర్ పుట్టినరోజును ఘనంగా నిర్వహిద్దాం

### కల్వకుర్తి నియోజకవర్గంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరణ

### గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కల్వకుర్తి ఇంచార్జ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**కడ్తాల్, ఫిబ్రవరి 15,(ప్రజా కలం)**

తెలంగాణ జాతిపిత, అభివృద్ధి ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజును పురస్కరించుకొని ఈ నెల 17న, గ్రీన్ ఇండియా చాలెంజ్ రూప కర్త జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు మొక్కలు నాటే వృక్షార్చన కార్యక్రమ పోస్టర్ ను, తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కల్వకుర్తి ఇంచార్జ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, ఇతర నేతలతో కలిసి ఆవిష్కరించారు.

సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే నాయకుడు కెసిఆర్ గారి జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా వృక్షార్జన కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన నాటినుండి వాతావరణంలో సమతుల్యతను కాపాడడంలో మాజీ ఎంపీ సంతోష్ కుమార్ గారి కృషి వెలకట్టలేనిదని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. వాతావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కొరకై శ్రమిస్తున్న లక్ష్మీ నర్సింహ్మా రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు విజితా రెడ్డి,దశరథ్ నాయక్,పగడాల రవి తేజ,నర్సింహ గౌడ్,అనురాధ పత్యనాయక్ మాజీ ఎంపీపీలు నిర్మల,శ్రీనివాస్ యాదవ్,జైపాల్ నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,విజయ్ గౌడ్,వైస్ ఎంపీపీ ఆనంద్,గోవర్ధన్ గుప్తా,ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గుప్తా, మండల అధ్యక్షులు కంబాల పరమేష్,శంకర్ యాదవ్,జైపాల్ రెడ్డి,పుట్ట రాంరెడ్డి,ఎంపీటీసీలు లచ్చిరామ్ నాయక్,రమేష్ సర్పంచులు శ్రీను నాయక్,అంబల్ల జంగయ్య నాయకులు శ్రీనివాస్ రెడ్డి,ఖలీల్,సూర్యప్రకాష్,లాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి: పన్యాల జైపాల్ రెడ్డి

### శ్రీరామ్ సేన గ్రూప్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

ఎల్బీనగర్ : శ్రీరామ్ సేన గ్రూప్ ఆధ్వర్యంలో దిల్ సుఖ్ నగర్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో వైద్య నిపుణులు బీపీ, షుగర్, ఈసీజీ వంటి ముఖ్యమైన ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు.

పలు రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వైద్య సలహాలు అందించడంతో పాటు, రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీను, విజయ్, లలిత్ కుమార్, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com